**నేటి కందం- నేటికి అందం**

మన బీహెచ్ ఈయల్ -పాం
దెను విశ్వములోని భారతీయులు మెచ్చన్
తనదగు యవిరళ కృషితో
ఘనతరమైనట్టి విశ్వకర్మ బహుమతిన్

(16-9-2008 బీ హెచ్ ఈ యల్ కు విశ్వకర్మ అవార్డు వచ్చినరోజు)

-రాధశ్రీ
సెల్:9494481210



# నేటి నిజం

తెలుగు దినపత్రిక

**చురక**

శృతి తప్పితే చైతన్యం
సమాజంలో జఢత్వం
విస్తరించు తిరోగమన
విధానాల మూఢత్వం
ప్రభుత్వాల పైన పెంచు
ప్రజల గుడ్డి విశ్వాసం
ఏది చేసినడుగలేని
ఎడ్డితనం ఆశ్వాసం

-వేల్పుల నారాయణ
9440433475



website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ సోమవారం 16-9-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:39 పేజీలు:6 వెల: రూ.1/-


# రూ. 2 లక్షలకు పైగా ఉన్న మొత్తాన్ని బ్యాంకులో చెల్లిస్తే మాఫీ పూర్తి

### -కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజు నుంచే హామీల అమలు ప్రారంభించాం



### - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ సెప్టెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజు నుంచే హామీల అమలు ప్రారంభించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని పది లక్షల రూపాయలకు పెంచామని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మరుసటి రోజే మహిళలకు ఆర్టిసిలో ఉచిత ప్రయాణం ప్రారంభించామని వివరించారు. గాంధీభవన్‌లో టిపిసిసి అధ్యక్ష బాధ్యతలు మహేష్ కుమార్ గౌడ్ స్వీకరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుంచి పిసిసి అధ్యక్ష బాధ్యత లు మహేష్ కుమార్ స్వీకరించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఆర్టిసిలో మహిళలు ఇప్పటివరకు 85 కోట్ల ప్రయాణాలు చేశారని, మోడీ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరను పెంచి మహిళలకు భారంగా మార్చిందని, గ్యాస్ సిలిండర్ మూలకు పడడంతో రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామన్నారు. చెప్పిన మాట ప్రకారం పంద్రాగస్టులోపే రూ. 2 లక్షల రుణమాఫీ చేసి చూపించామని, వ్యవసాయ రుణం రూ.2 లక్షలకు పైగా ఉన్న రైతులు బయపడొద్దని రేవంత్ రెడ్డి హెచ్చరించారు. రూ. 2 లక్షలకు పైగా ఉన్న మొత్తాన్ని రైతులో బ్యాంకులో చెల్లిస్తే రెండు లక్షల రూపాయలు రుణమాఫీ పూర్తి అవుతుందన్నారు. కెసిఆర్ కుటుంబంలో ఉద్యోగాలు పోతేనే యువతకు ఉద్యోగాలు వస్తాయని అనాడే చెప్పానని, ఇప్పటికే 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చామన్నారు. కరెంట్ బిల్లులకు భయపడి ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్లు వాడలేదని, అందుకే ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత కరెంట్ ఇచ్చి విద్యార్థులకు ఎంతో మేలు చేశామని రేవంత్ రెడ్డి వివరించారు.

# ఉత్తరప్రదేశ్‌లో ఘోర ప్రమాదం.. భవనం కుప్పకూలడంతో తొమ్మిది మంది మృతి

లక్నో సెప్టెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఉత్తరప్రదేశ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. మీరట్‌లోని జకీర్ కాలనీలో మూడంతస్తుల భవనం కుప్పకూలడంతో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. శిథిలాల క్రింద చిక్కుకున్న14 మందిని శిథిలాల నుండి సురక్షితంగా బయటకు తీసుకువచ్చారని.. 9 మంది మరణించినట్లు పోలీసులు వెల్లడించారు. ఇంకొంత మంది శిథిలాల కింద చిక్కుకుపోయినంట్లు తెలుస్తోంది. ఘటనపై సమాచారం అందుకున్న నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డిఆర్ఎఫ్), స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్(ఎన్‌డిఆర్ఎఫ్) బృందాలు, స్నిఫర్ డాగ్‌ల సహాయంతో వర్షం కురుస్తున్నప్పటికీ సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. శిథిలాల క్రింద చిక్కుకున్న వారిని బయటకు తీసుకొచ్చిందుకు శ్రమిస్తున్నారు.కాగా.. ఉత్తరప్రదేశ్‌లోని 11 జిల్లాల్లో భారీ వర్షాల కారణంగా వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వరదల కారణంగా ఇప్పటికే 17 మంది మరణించినట్లు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది. మృతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.4 లక్షల చొప్పున అర్థిక సాయం అందించారు. ఇప్పటివరకు వరదల కారణంగా మొత్తం 3,056 ఇళ్లు దెబ్బతిన్నాయని అధికారులు తెలిపారు.

# వరదలతో ఇరిగేషన్ శాఖకు రూ. 500 కోట్లు నష్టం - మంత్రి ఉత్తమ్



నల్గొండ, సెప్టెంబర్ 15: నాగార్జున సాగర్ ఎడమ కాలువ గండిని వారం రోజుల్లో పూర్తి చేస్తామన్నారు ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. రాత్రి పగలు పనిచేసే గంటని పూడ్చే విధంగా కార్యాచరణ రూపొందించామని తెలిపారు.

సూర్యాపేట జిల్లా కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాలలో నేడు ఉత్తమ్ పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నడిగూడెం మండలం కాగితపు రామచంద్రాపురం 132 కిలోమీటర్ వద్ద ఎడమ కాలువకు గండి పడింది.దీంతో గండి పడిన ప్రాంతంలో జరుగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించారు.

అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, గండి పూడ్చివేతకు రాష్ట్ర ప్రభుత్వం 2.10 కోట్ల రూపాయలు ఇప్పటికే మంజూరు చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10000 కోట్ల నష్టం జరిగినట్లు అంచనా వేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇరిగేషన్ శాఖకు 500 కోట్లకు పైగా నష్టం వాటిల్లిందన్నారు..

యుద్ధ ప్రాతిపదికన కాలువలు చెరువులు పంప్ హౌస్ లను మరమ్మత్తులు చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది రైతులకు నష్టం జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

వరద నష్టాన్ని కేంద్రానికి నివేదిక అందించామన్నారు. కేంద్ర సహాయం కోసం వేచి చూడకుండా.. యుద్ధ ప్రాతిపదికను పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. కేంద్ర సాయం సానుకూలంగా ఉంటుందని ఆశిస్తున్నామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

మరోవైపు ఎడమ కాల్వ వెంబడి చాలా చోట్ల కాల్వ లైనింగ్, కట్టలు కోతకు గురికావడంతో వరద ముప్పు పొంచి ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. యాద్గారపల్లి మేజర్ పరిధిలోని మిర్యాలగూడ మండలం ఐలాపురం, వేములపల్లి మండలం అన్నపరెడ్డిగూడెం మధ్య దాదాపు 3.5 కిలోమీటర్ల మేర లైనింగ్ దెబ్బతిన్నది. నడిగూడెం మండలం రామాపురం, చాకిరాల, సిరిపురం, కహిరారామచంద్రాపురం గ్రామాల సమీపంలో కాలువ కట్టలు దెబ్బతిన్న విషయం తెలిసిందే..

# తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరణ..

### -నిజాం నుంచి విముక్తి కల్పించింది కాంగ్రెస్ పార్టీ.. బిజెపికి సంబంధం లేదు

### -ప్రత్యేక రాష్ట్రం ఇచ్చింది కూడా కాంగ్రెస్ : ఉత్తమ్

హైదరాబాద్ సెప్టెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా నిజామాబాద్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్ గాంధీ భవన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో నూతన పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. దీంతో గత కొంతకాలంగా టీపీసీసీ అధ్యక్షుడు ఎవరంటూ సాగిన ఉత్కంఠకు తెరపడినట్లు అయింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, ఏఐసీసీ సెక్రెటరీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు, కాంగ్రెస్ ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు. పదవీ బాధ్యతల అనంతరం మహేశ్ కుమార్ గౌడ్‌కు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభినందలు తెలిపారు.ఈ ఏడాది జులై 7న అప్పటివరకూ టీపీసీసీ చీఫ్‌గా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి పదవీ కాలం ముగిసింది. దీంతో ఆ స్థానం కోసం పలువురు సీనియర్ నేతలు పోటీ పడ్డారు. వీరిలో కాంగ్రెస్ ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీ గౌడ్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ పేర్లు బలంగా వినిపించాయి. వీరంతా పదవి కోసం ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అయితే అనూహ్యంగా పార్టీ అధిష్ఠానం మహేశ్ కుమార్ గౌడ్ పేరు ప్రకటించింది. ఆయన నియామకాన్ని తెలియజేస్తూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ ప్రకటన సైతం విడుదల చేశారు. ఈ మేరకు ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో మహేశ్ కుమార్ గౌడ్ టీపీసీసీ చీఫ్‌గా పగ్గాలు చేపట్టారు. కాంగ్రెస్ పార్టీలో సామాజిక న్యాయం ఉంటుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశంసించారు. వెనుకబడిన తరగతులకు కాంగ్రెస్ పార్టీ ఎక్కువ అవకాశం ఇస్తుందని ఉత్తమ్ తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో అత్యధిక మెజార్టీ తో గెలిచి ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే తమ లక్ష్యమన్నారు. 1948 సెప్టెంబర్ 17న తెలంగాణకు స్వాతంత్ర్య వచ్చిందన్నారు. నిజాం నుంచి విముక్తి కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని, బిజెపికి సంబంధం లేదన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఇచ్చింది కూడా కాంగ్రెస్ అని ఉత్తమ్ కొనియాడారు.



# నేడు దేశంలో తొలి వందే భారత్ మెట్రో రైలు ఆరంభం

న్యూ డిల్లీ సెప్టెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );దేశంలో తొలి వందే భారత్ మెట్రో రైలు సోమవారం ( 16వ తేదీ) ఆరంభం కానుంది. వందేభారత్ రైళ్ల శ్రేణిలో ఇప్పుడు ఎసికోచ్‌ల వందే మెట్రోలు పట్టాలపైకి వస్తాయి. ప్రధాని నరేంద్ర మోడీ తొలి వందే భారత్ మెట్రో రైలుకు గుజరాత్‌లోని భుజ్‌లో పచ్చజెండా చూపి ఆరంభిస్తారు. ఇది భుజ్ అహ్మదాబాద్ల మధ్య వారానికి ఆరురోజులు నడుస్తుంది. 9 స్టాప్‌లతో , పూర్తి ఎసి అన్‌రిజర్వ్‌డ్‌గా ఇది సాగుతుంది.ఉదయం ఐదు గంటలకు భుజ్‌లో బయలుదేరే రైలు అహ్మదాబాద్ జంక్షన్‌కు ఉదయం 10.50 గంటలకు చేరుతుంది. 360 కిలోమీటర్ల దూరానికి కనీస ఛార్జిని రూ 30గా ఖరారు చేశారు. గరిష్టంగా 110 కిలోమీటర్ల వేగంతో 5 గంటల 45 నిమిషాలలో గమ్యం చేరుకోవచ్చునని రైల్వే పౌర సంబంధాల శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. గుజరాత్‌లో తన రెండు రోజుల పర్యటనలో భాగంగా ప్రధాని ఈ మెట్రోను పట్టాలపైకి తీసుకువస్తున్నారు. ఈ రైలులో దాదాపు 3500 మంది వరకా కూర్చుని నిల్చుని ప్రయాణించవచ్చు.

# మూడు సూత్రాలు పాటించండి .. ఆరోగ్యం గా ఉండండి -వెంకయ్య నాయుడు




హైదరాబాద్, సెప్టెంబర్ 15 :పౌష్టికాహారం తీసుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, దురలవాట్లకు దూరంగా ఉండటం.. ఈ మూడు సూత్రాలను తప్పనిసరిగా పాటిస్తే సంపూర్ణ ఆరోగ్యం మన సొంతమని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. బోరబండలోని నాట్కో ప్రభుత్వ పాఠశాలలో స్వర్ణ భారత్ ట్రస్ట్ హైదరాబాద్ చాప్టర్, ఏఐజీ ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని నేడు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్పొరేట్ ఆస్పత్రి వైద్యులే పేదల వద్దకు వెళ్లి వైద్య పరీక్షలు చేసి, తగిన సూచనలు ఇవ్వాలన్న మంచి ఆలోచనతో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.

వీటిపై వైద్యులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. .

# ఇంజనీర్ల దినోత్సవం నేపథ్యంలో సర్ ఎం.విశ్వేశ్వరాయకు ప్రధానమంత్రి నివాళి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15 : ఇంజనీర్ల దినోత్సవం సందర్భంగా సర్ ఎం.విశ్వేశ్వరాయ దేశానికి చేసిన సేవలను స్మరిస్తూ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆయనకు నివాళి అర్పించారు. అలాగే దేశవ్యాప్తంగాగల ఇంజనీర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ మేరకు సామాజిక మాధ్యమం ట్విట్టర్ ద్వారా పంపిన సందేశంలో: “ఇంజనీర్ల దినోత్సవం నేపథ్యంలో ప్రతి రంగంలోనూ ఆవిష్కరణల ద్వారా సంక్లిష్ట సవాళ్లను పరిష్కరిస్తూ దేశ ప్రగతికి సారథ్యం వహిస్తున్న ఇంజనీర్లందరికీ శుభాకాంక్షలు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ రంగంలో దేశానికి అమూల్య సేవలతో జగమెరిగిన సర్ ఎం.విశ్వేశ్వరాయను గౌరవ పురస్సరంగా స్మరించుకుంటున్నాను'' అని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

# గోవు సర్వసుఖ ప్రదాత..అందరికీ స్ఫూర్తిదాయకం:ప్రదాని మోడీ



న్యూఢిల్లీ సెప్టెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : ప్రధాని నరేంద్ర మోడీ స్థానిక లోక్ కళ్యాణ్ మార్గ్ నివాసం సరికొత్త దీపజ్యోతిని సంతరించుకుంది. తన ఇంటికి సరికొత్త కళగా ఆవు దూడ కుటుంబ సభ్యురాలిగా వచ్చిందని, ఈ దూడకు దీపజ్యోతి అని పేరు పెట్టినట్లు మోడీ ఎక్స్ సామాజిక మాధ్యమంలో తెలిపారు. తమ నివాసంలోని తల్లి ఆవు పండంటి దూడకు జన్మనిచ్చింది.

మా కుటుంబంలో అరుదెంచిన ఆడబిడ్డగా భావించాను, పైగా ముద్దులొలికే ఈ దూడ నుదుటిన జ్యోతి గుర్తు ఉంది. అందుకే ఈ దూడకు దీపజ్యోతి పేరు పెట్టినట్లు మోడీ సందేశం వెలువరించారు. పుట్టిన దూడ ఓ బిడ్డగా ఇంటిలోపలికి రావడం, కలియతిరగడం, మోడీ ఈ దూడను ఎత్తుకుని ఉండటం వంటి లాలించడం వంటి దృశ్యాలు ఈ వీడియోలో వెల్లువెత్తాయి. దూడతో కలిసి ఇంటి ఆవరణలోని తోటలో కూడా మోడీ కలియతిరిగారు. మన వేదాలలో గోవు సర్వసుఖ ప్రదాత అనే నానుడి ఉంది. ఇది తనకే కాదు అందరికీ స్ఫూర్తిదాయకమే అవుతుందని మోడీ తమ సందేశంలో పేర్కొన్నారు. మా ఇంటికి మరో సభ్యురాలు వచ్చింది. ఇంతకు మించిన ఆనందం ఏముందని స్పందించారు. దీపజ్యోతి మెడలో పూలమాల వేయడం, లాలించడం, ఈ చిన్నారి కూడా మోడీని వీడకుండా తిరగడం ఆసక్తికరం అయింది.

# దివ్యాంగుడైన దళితునికి కేటాయించిన స్థలంలో ఇల్లు కట్టుకున్న సిఎం సిద్ధరామయ్య

### – కేంద్ర మంత్రి జెడి (ఎస్)నేత హెచ్‌డి కుమారస్వామి

న్యూ డిల్లీ సెప్టెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);దివ్యాంగుడైన దళితునికి కేటాయించిన స్థలంలో ముఖ్యమంత్రి సిద్ద రామయ్య గతంలో డిప్యూటీ సిఎంగా ఉన్నప్పుడు అక్రమంగా ఇల్లు కట్టుకున్నారని కేంద్ర మంత్రి జెడి (ఎస్)నేత హెచ్‌డి కుమారస్వామి ఆరోపించారు. సిద్దరామయ్య అక్రమంగా మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముద్ర) లేఅవుట్ లోని 14 స్థలాలను తన భార్యకు కేటాయించడమే కాక, దళితునికి కేటాయించిన స్థలంలో స్వయంగా సిద్ధరామయ్యే ఇల్లు కట్టుకున్నారని ఆరోపించారు. ఆ స్థలాన్ని దళితుడైన దివ్యాంగునికి కేటాయించడమైందని, ఈ మేరకు సదరు లబ్ధిదారుడు మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముద్ర)కి రూ. 24,000 చెల్లించడం కూడా జరిగిందని కుమారస్వామి వివరించారు. “సాకమ్మ పేరున బోగస్ డాక్యుమెంట్లు పుట్టించి ఆ స్థలంలో మీరు (సిద్ధరామయ్యను ఉద్దేశించి) సాకమ్మ నుంచి 10,000 చదరపు అడుగుల స్థలం పొందడమే కాకుండా ఇల్లు కట్టుకున్నారు” అని కుమారస్వామి ముఖ్యమంత్రి సిద్ద రామయ్యపై ఆరోపణలు చేశారు.“ఆ దళితుడు వచ్చి చూస్తే తన స్థలంలో ఎవరో ఇల్లు కట్టుకున్నారని బాధపడతాడు” అని వ్యాఖ్యానించారు. “అప్పుడు జరిగిన అభివృద్ధి పనులను ప్రజలు మర్చిపోవచ్చు. కానీ కుమారస్వామి దగ్గర ఇంకా ఆనాటి డాక్యుమెంట్లు ఉన్నాయి.ఆయన (సిద్ద రామయ్య) పదేపదే తన జీవితం తెరిచిన పుస్తకం అని చెబుతుంటారు. ఆ పుస్తకాన్ని తెరిచి, ఆ స్థలాన్ని తరువాత ఎవరికి అమ్మారు? ఎవరి పేరున ఇంకా ఆ స్థలం ఉంది.. కేవలం పేరుకే బయటివారికి అమ్మినట్టు చూపించారు. మరో రామాయణ ప్రారంభమవుతుంది '' అని కుమారస్వామి నిలదీశారు. ముద్ర స్కామ్‌పై గవర్నర్ దర్యాప్తుకు ఆదేశించిన నేపథ్యంలో కుమారస్వామి ఈ ఆరోపణలు చేవారు. కర్ణాటక డిప్యూటీసిఎంగా సిద్దరామయ్య 1996 నుంచి 1999 వసరే . 2004 నుంచి 2005 వరకు జనతాదళ్, జనతాదళ్ (సెక్యులర్) ప్రభుత్వాల కాలంలో పనిచేశారు. అయితే ఎప్పుడు ఇదంతా జరిగిందో కుమారస్వామి నిర్దిష్టంగా చెప్పలేదు.

# హైదరాబాద్ మెట్రో స్టేషన్‌లలో అందుబాటులోకి ఆరోగ్య సేవలు



హైదరాబాద్ సెప్టెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: దేశంలోనే మొట్టమొదటి సారిగా హైదరాబాద్ మెట్రో స్టేషన్‌లలో ఆరోగ్య సేవలు అందుబాటులోకి రావడం గర్వకారణమని గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. మిట్టా ఎక్స్‌లెన్స్ ఆధ్వర్యంలో ఈరోజు (ఆదివారం) ఎల్‌బీనగర్ మెట్రో స్టేషన్‌లో పాలీ హెల్త్ క్లినిక్ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి హాజరయ్యారు. ఎల్‌బీనగర్ వరకు మెట్రో రైల్లో ప్రయాణించిన ఆమె.. ఆ స్టేషన్‌లో లాంఛనంగా ఆరోగ్య సేవలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ... మెట్రో ప్రయాణికులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు కూడా ఈ వైద్య సేవలను వినియోగించుకోవచ్చని సూచించారు. తొలిసారిగా హెల్త్ ఏటీఎం కూడా అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. రక్త పరీక్షలు, డయాగ్నస్టిక్ సౌకర్యం, మెడికల్ షాప్, వైద్య నిపుణులు, ఫిజియోథెరపీ, టెలీమెడిసిన్, డెంటల్ కేర్ ఇలా అన్నీ సౌకర్యాలు మెట్రో స్టేషన్‌లో ఉంటాయన్నారు. ఆధునిక కార్పొరేట్ స్థాయి వైద్యం మెట్రో స్టేషన్‌లలో అందుబాటులోకి రావడం దేశంలోనే రికార్డు అని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి వివరించారు.ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... లక్షలాది మంది ప్రయాణించే మెట్రో ట్రైన్లలో ఎలాంటి అనారోగ్యానికి గురైనా వెంటనే ఎమర్జెన్సీ క్లినిక్స్ ఆయా మెట్రోస్టేషన్లలో అందుబాటులోకి తీసుకు రావడం గొప్ప విషయమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు చూపు ఆదర్శనీయమని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు.మిట్టా ఎక్స్ లెన్స్ చైర్మన్ డా. మిట్టా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఎల్‌బీనగర్‌లో తొలి క్లినిక్ ప్రారంభించామని, త్వరలో మియాపూర్, రాయదుర్గం మెట్రో స్టేషన్లలో ఈ సేవలను అందుబాటులోకి తీసుకు రానున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా వంద మెట్రో కేంద్రాల్లో ఆరోగ్య సేవలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇచ్చిన ‘ఎనీమియా ముక్త భారత్’ పిలుపులో భాగంగా తాము ఉచితంగా హిమోగ్లోబిన్ పరీక్షలు చేయనున్నట్లు ప్రకటించారు.అలాగే విజన్ చెక్, ఆడియోమెట్రీ లాంటి 21 టెస్టులు ఉచితంగా చేయనున్నట్లు మిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మిట్టా ఎక్స్ లెన్స్ డైరెక్టర్లు డాక్టర్ నిఖిల్, సీనియర్ జర్నలిస్ట్ డా. మహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఓజోన్ పొర పలుచబడకుండా చూసుకోలేమా !

## (16 సెప్టెంబర్ 'అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినం' సందర్భంగా)

పర్యావరణంలోని స్ట్రాటోవరణంలో (15–35 కిమీ దూరాన) సహజ రసాయన ప్రక్రియల్లో ఏర్పడిన ఓజోన్ పొర గొడుగులా పని చేస్తూ, సూర్యకాంతిలోని ప్రమాదకర అతినీలలోహిత కిరణాలను శోషణం చేసుకొని ప్రాణులకు ప్రయోజనకరమైన సూర్యరశ్మిని భూఉపరితలంపై పడేలా పనిచేయడంతో మానవాళితో పాటు సకల జీవకోటి కూడా పరిరక్షించబడుటకు సదవకాశం లభించింది. ఆధునిక శాస్త్రసాంకేతిక ప్రగతి పరుగుల్లో మునిగి తేలుతున్న నవ్య మానవాళి స్వల్పకాలిక ప్రయోజనాల వలలో చిక్కి అనాలోచితంగా/స్వార్థపూరితంగా చేపట్టిన కార్యాలతో ఓజోన్ పొర క్రమంగా తరుగుతున్నట్లు 1970ల్లోనే శాస్త్రజ్ఞులు గమనించారు. ఓజోన్ పొర తరిగితే ప్రాణికోటి ఆరోగ్యకర మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని తెలుసుకోవాలి. సూర్యరశ్మి లేకుండా జీవరాసుల మనుగడ ఉండదు. కాని సూర్యకాంతిలోని అతినీలలోహిత కిరణాలు భూమిని చేరితే వృక్షజంతు జీవులు పలు తీవ్ర అనారోగ్యాల బారినపడి మనుగడ సాగించడం కష్టం అవుతుంది. త్రిపరమాణుక ఆక్సీజన్ అణువును (03) ఓజోన్ అంటాం.

### అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినం–2024:

ఓజోన్ పొర పరిరక్షణకు అంతర్జాతీయ సమాజం నడుబిగించాలని పిలుపునిచ్చిన మాన్‌ట్రేయల్ ప్రోటోకాల్ 16 సెప్టెంబర్ 1987న తీర్మానించింది. ఈ చారిత్రక నిర్ణయానికి గుర్తుగా 1994లో ఐరాస నిర్ణయం ఆధారంగా ప్రతి ఏట 16 సెప్టెంబర్‌న ప్రపంచ దేశాలు 'అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినం' పాటించడం ప్రారంభించారు. 'మాన్‌ట్రియేల్ ప్రోటోకాల్ : అడ్వాన్సింగ్ క్లైమేట్ అక్షన్' అనే థీమ్‌తో 2024లో ప్రపంచ దేశాలు ఓజోన్ పొరను పరిరక్షించడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. ఓజోన్ పొర కారణంగా భూగ్రహంపై సమస్త జీవరాసుల మనుగడ సాధ్యం కావడంతో పాటు జీవ వైవిధ్య పరిరక్షణ కూడా జరుగుతుందని గమనించాలి. ఓజోన్ పొర పలుచబడటం వల్ల పలు తీవ్ర అనారోగ్య సమస్యలు, జీవావరణ వ్యవస్థకు భంగం వాటిల్లడం, వాతావరణ ప్రతికూల మార్పులకు ఆజ్యం పోయడం జరుగుతుందని హెచ్చరిస్తున్నారు.

### ఓజోన్ పొర పలుచబడటానికి ప్రధాన కారణమైన రసాయనాలు:

ద్విపరమాణుక ఆక్సీజన్ అణువు (02) ప్రాణవాయువుగా ఉపయోగపడుతుంది. నవజాత ఆక్సీజన్ పరమాణువు (0) స్వయం ప్రతిపత్తి, మనుగడ ఉండదని తెలుసుకోవాలి. ద్విపరమాణుక ఆక్సీజన్ (02), త్రిపరమాణుక ఓజోన్ (03)లను విభిన్న ఆక్సీజన్ రూపాంతరాలుగా గుర్తించాలి. ఓజోన్ పొర పలుచబడటానికి దాదాపు 100కు పైగా మానవ నిర్మిత రసాయనాలు కారణమని నిపుణులు తేల్చారు. కార్బన్ పరమాణువులతో ఫ్లోరిన్, క్లోరిన్, బ్రోమిన్, ఐయోడిన్ పరమాణువులు కలిసినపుడు ఏర్పడే రసాయనాలను హాలో కార్బన్స్ అంటాం. హాలో కార్బన్లకు ఓజోన్ పొరను తగ్గించే ధర్మం ఉంటుంది. మిథైల్ బ్రోమైడ్, మిథైల్ క్లోరోఫామ్, కార్బన్ టెట్రాక్లోరైడ్, హాలోన్స్, క్లోరోఫ్లోరో కార్బన్లు (సియఫ్‌సిలు), హైడ్రోక్లోరోఫ్లోరోకార్బన్లు (హెచ్‌సియఫ్‌సిలు) మె?దలగు పలు మ్యాన్–మేడ్ రసాయనాల వల్ల ఓజోన్ పొరకు ప్రమాదం ఏర్పడుతున్నది. రిఫ్రిజిరేషన్, ఏయిర్ కండీషనర్లు, ద్రావణులు, ప్రొపెల్లెంట్స్, ఫోమ్–బ్లోయింగ్ ఏజంట్ల తయారీలో వాడబడే రసాయనాలతో ఓజోన్ పొర పలుచబడటంతో పాటు కొన్ని ప్రాంతాల్లో చిల్లులు (ఓజోన్ హోల్) పడ్డట్లు గమనించారు. ఓజోన్ పొర పలుచబడినపుడు అతినీలలోహిత కిరణాలు భూమిపై చేరి మానవాళికే కాకుండా జంతువులకు చర్మ కాన్సర్, కాటరాక్ట్ లాంటి పలు అనారోగ్యాలు కలుగుతాయి. ఈ ప్రమాదకర కిరణాలు హరిత క్షేత్రాలపై పడినపుడు పంటలకు హాని, పర్యావరణానికి ప్రమాదం ఏర్పడుతుంది.

### ఓజోన్ పొర పరిరక్షణకు ప్రపంచ దేశాల ప్రతినలు:

ఓజోన్ పొర పరిరక్షణకు అంతర్జాతీయ సమాజం నడుం బిగించాలనే సదుద్దేశంతో 22 మార్చి 1985న 28 దేశాలు 'వియన్నా కన్వెన్షన్' తీర్మానంపై సంతకాలు చేశారు. వియన్నా కన్వెన్షన్ పునాదిగా చేసుకొని 16 సెప్టెంబర్ 1987న ఓజోన్ పొరకు ప్రమాదకరంగా మారిన రసాయనాల ఉత్పత్తిని ప్రణాళికాబద్ధంగా, దశల వారీగా తగ్గించడానికి అంగీకరించిన ప్రపంచదేశాలు 'మాన్‌ట్రేయిల్ ప్రోటోకాల్'ను ఏకగ్రీవంగా ఆమోదించారు. అంతర్జాతీయ ఒప్పందం ప్రకారం అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలు ఓజోన్ పొరకు కారణమైన ప్రమాదకర రసాయనాల వాడకాన్ని క్రమంగా తగ్గించడం ప్రారంభించారు. ఓజోన్ పొర మనుగడకు అత్యంత ప్రమాదకరంగా మారిన సియఫ్‌సిలు, హాలోన్స్ తయారీ, వాడకాన్ని తొలి దశలో తగ్గించుటకు చర్యలు తీసుకుంటున్నారు. రెండవ దశలో హెచ్‌సియఫ్‌సిల వాడకాన్ని తగ్గించడానికి 1992లో నిర్ణయం తీసుకున్నారు. ఓజోన్ గొడుగుకు ప్రమాదకరంగా మారిన రసాయనాలను అభివృద్ధి చెందిన దేశాలు 2030 వరకు, అభివృద్ధి చెందుతున్న దేశాలు 2040 వరకు పూర్తిగా తగ్గించాలనే లక్ష్యం ఏర్పాటు చేశారు. ఈ దిశలో మాన్‌ట్రేయిల్ ప్రోటోకాల్ ప్రగతిని అధ్యయనం చేసి, హెచ్‌సియఫ్‌సిలను తగ్గించాలనే గట్టి సంకల్పాన్ని వ్యక్తం చేశారు. 15 అక్టోబర్ 2016న కిగాలీ, ర్వండాలో జరిగిన సమావేశంలో హెచ్‌యఫ్‌సిలను తగ్గించాలనిఏకగ్రీవంగ అంగీకరించారు. మాన్‌ట్రేయిల్ ఒప్పందం జరిగి మూడున్నర దశాబ్దాలు అవుతున్న వేళ ఓజోన్ పొర పరిరక్షణకు మరింత పట్టుదలతో చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఈ అంతర్జాతీయ ఒప్పందాలతో 99 శాతం ప్రమాదకర రసాయనాల ఉత్పత్తిని కట్టడి చేయగలగడం హర్షదాయకం. ఇలాగే దేశాలన్నీ కఠిన చర్యలు తీసుకున్నపుడు తరిగిన ఓజోన్ పొర తిరిగి ఏర్పడడం, జీవుల ప్రశాంత మనుగడకు బాటలు పడతాయి.

అత్యంత తెలివైన మానవుడు తన గోతిని తానే తవ్వుకోవద్దని, బతికితేనే ప్రగతి అని మరిచి పోవడం, మన నిల్లక్ష్యమే మన మనుగడను ప్రశ్నార్థకం చేస్తుందని గుణపాఠం తెచ్చుకోవాలి. ఎవరు నిలబడిన కొమ్మను వారే నరుక్కోవడం ఆత్మహత్యాసదృశం అవుతుంది. ఓజోన్ పొరను రక్షించుకుంటూ, మనం బతుకుతూ సకల ప్రాణికోటికి జీవితాన్ని ప్రసాదిద్దాం, పర్యావరణానికి పట్టం కడదాం.

– డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# దేశవ్యాప్తంగా 26 లక్షల పీఎంఎవై లబ్దిదారుల గృహ ప్రవేశ వేడుకలను భువనేశ్వర్ లో ప్రారంభించనున్న ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15 :సెప్టెంబర్ 15 నుంచి 17 వరకు జార్ఖండ్, గుజరాత్, ఒడిశాలలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ పర్యటించనున్నారు. సెప్టెంబరు 15న ప్రధాన మంత్రి జార్ఖండ్ చేరుకుని ఉదయం 10 గంటలకు టాటానగర్ జంక్షన్ రైల్వే స్టేషన్ వద్ద టాటానగర్–పాట్నా వందే భారత్ రైలును ప్రారంభించనున్నారు. 10:30 గంటలకు రూ.660 కోట్లకు పైగా విలువ గల పలు రైల్వే ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేసి వాటిని జాతికి అంకితం చేస్తారు. జార్ఖండ్‌లోని టాటానగర్‌లో 20 వేల మంది ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజనా ? గ్రామీణ్ (పీఎంఏవై ? జీ) లబ్దిదారులకు గృహాల మంజూరు పత్రాలను ప్రధాని అందజేస్తారు.

సెప్టెంబరు 16న ఉదయం 9:45 గంటలకు, గుజరాత్‌లోని గాంధీనగర్‌లో పీఎమ్ సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన లబ్దిదారులతో ప్రధాని మాట్లాడతారు. ఆ తరువాత 10:30 గంటలకు స్థానిక మహాత్మా మందిర్‌లో నిర్వహించే 4వ ప్రపంచ పునరుత్పాదక ఇంధన పెట్టుబడిదారుల సమావేశం, ఎక్స్ పో (రీ–ఇన్వెస్ట్)ను ఆయన ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 1:45 గంటలకు ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ అహ్మదాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టును ప్రారంభించి, సెక్షన్ 1 మెట్రో స్టేషన్ నుంచి గిఫ్ట్ (జీఐఎఫ్‌టీ) సిటీ స్టేషన్ వరకు మెట్రోలో ప్రయాణిస్తారు. అలాగే 3:30 గంటలకు అహ్మదాబాద్‌లో రూ. 8000 కోట్లకు పైగా విలువైన పలు అభివృద్ధి పనుల ప్రారంభం, శంకుస్థాపనలు చేయనున్నారు.

సెప్టెంబరు 17న, ప్రధాని ఒడిశాకు వెళతారు. ఉదయం 11:15 గంటలకు ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజనా ? పట్టణ ప్రాంత లబ్దిదారులతో మాట్లాడతారు. ఆ తరువాత మధ్యాహ్నం 12 గంటలకు భువనేశ్వర్ లో రూ. 3800 కోట్లకు పైగా విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి వాటిని జాతికి అంకితం చేస్తారు.

**టాటానగర్ లో ప్రధాని పర్యటన**

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రూ 660 కోట్ల కంటే ఎక్కువ విలువైన వివిధ రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి, వాటిని జాతికి అంకితం చేయనున్నారు. జార్ఖండ్‌లోని దేవ్ గఢ్ జిల్లాలో మధుపూర్ బై పాస్ మార్గం, హజారీబాగ్ జిల్లాలో హజారీబాగ్ టౌన్ కోచింగ్ డిపోకు ఆయన శంకుస్థాపన చేస్తారు. మధుపూర్ బై పాస్ మార్గం పూర్తయితే, హౌరా–ఢిల్లీ ప్రధాన మార్గంలో రైళ్ల రాకపోకలు సులభతరం అవుతాయి. అలాగే గిరిడీ, జసిడీ మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. ఈ స్టేషన్ వద్ద ఉన్న హజారీబాగ్ టౌన్ కోచింగ్ డిపో వద్ద రైలు బోగీలకు మరమ్మతులు చేయడం సులువుగా మారుతుంది.

బొండాముండా–రాంచీ సింగిల్ లైన్ సెక్షన్‌లో అలాగే రాంచీ, మురీ, చంద్రపురా స్టేషన్‌ల మీదుగా వెళ్లే రూర్కెలా–గోమో మార్గంలో భాగమైన కుర్కురా–కనరోన్ డబ్లింగ్‌ను ప్రధాని జాతికి అంకితం చేస్తారు. ఈ ప్రాజెక్ట్ సరుకులు, ప్రయాణీకుల రవాణాను గణనీయంగా మెరుగుపరుస్తుంది. ఇవే కాకుండా, సాధారణ ప్రజల భద్రత కోసం 04 రోడ్ అండర్ బ్రిడ్జిలను (ఆర్‌యూబీలను) ప్రధాని జాతికి అంకితం చేస్తారు.

ఈ వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైళ్ల ప్రారంభంతో సాధారణ ప్రయాణికులు, వివిధ వృత్తులు, వ్యాపారాలు నిర్వహించుకునే వారికి, అలాగే విద్యార్థులకు చాలా ప్రయోజనం చేకూరుతుంది. ఈ రైళ్ల ద్వారా దేవ్ గఢ్ (జార్ఖండ్)లోని బైద్యనాథ్ థామ్, వారణాసిలోని కాశీ విశ్వనాథ్ ఆలయం (ఉత్తరప్రదేశ్), కోల్‌కతా (పశ్చిమ బెంగాల్)లోని కాళీఘాట్, బేలూర్ మఠం మొదలైన పుణ్యక్షేత్రాలకు త్వరగా చేరుకోవచ్చు. దీనివల్ల ఈ ప్రాంతంలో ఆధ్యాత్మిక పర్యాటకం అభివృద్ధి చెందుతుంది. అంతేకాకుండా, ధన్‌బాద్‌లోని బొగ్గు గనుల పరిశ్రమలు, కోల్‌కతాలోని జనపనార పరిశ్రమలు, దుర్గాపూర్‌లోని ఇనుము, ఉక్కు అనుబంధ పరిశ్రమలకు కూడా ప్రోత్సాహం లభిస్తుంది.

అందరికీ ఇళ్లు అందించే విషయంలో తన నిబద్ధతకు అనుగుణంగా, ప్రధాన మంత్రి జార్ఖండ్‌కు చెందిన 20 వేల మంది ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన–గ్రామీన్ (పీఎమ్ఏవై–జీ) లబ్ధిదారులకు గృహ మంజూరు పత్రాలను అందజేస్తారు. లబ్ధిదారులకు మొదటి విడత సహాయాన్ని ఈ సందర్భంగా ఆయన విడుదల చేయనున్నారు. 46 వేల మంది లబ్ధిదారుల గృహ ప్రవేశ వేడుకల్లో కూడా ప్రధాన మంత్రి పాల్గొంటారు.

**గాంధీనగర్‌లో ప్రధానమంత్రి**

గుజరాత్‌లోని గాంధీనగర్‌లో గల మహాత్మా మందిర్‌లో నిర్వహించనున్న రీ–ఇన్వెస్ట్ 2024 ఎక్స్ పోని శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభిస్తారు. పునరుత్పాదక ఇంధన తయారీ, వినియోగంలో భారత్ సాధించిన గణనీయమైన పురోగతిని ఈ కార్యక్రమం చాటిచెబుతుంది. రెండున్నర రోజుల పాటు జరిగే ఈ సదస్సు ప్రపంచ దేశాల ప్రతినిధులను ఆకర్షిస్తుంది. సదస్సుకు హాజరయ్యే వారు చీఫ్ మినిస్టీరియల్ ప్లీనరీ, సీఈఓ రౌండ్ టేబుల్, అలాగే వినూత్న ఫైనాన్సింగ్, గ్రీన్ హైడ్రోజన్ అలాగే భవిష్యత్తు ఇంధన పరిష్కారాలపై ప్రత్యేక చర్చలు, మరి ఇతర కార్యక్రమాలలో పాల్గొంటారు. జర్మనీ, ఆస్ట్రేలియా, డెన్మార్క్ అలాగే నార్వే భాగస్వామ్య దేశాలుగా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నాయి. గుజరాత్ రాష్ట్రం ఆతిథ్య హోదాలో అలాగే ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, తెలంగాణ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు భాగస్వామ్య రాష్ట్రాలుగా పాల్గొంటున్నాయి.

200 గిగా వాట్ల కంటే ఎక్కువ సామర్థ్యం గల శిలాజేతర ఇంధన సామర్థ్యాన్ని సాధించడంలో విజయం సాధించడానికి కారకులైన వారిని సదస్సులో సన్మానిస్తారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ కంపెనీలు, అంకుర సంస్థలు అలాగే ప్రముఖ పారిశ్రామిక వర్గాలకు చెందిన అత్యాధునిక ఆవిష్కరణలను ఇక్కడ ప్రదర్శించనున్నారు. ఈ ప్రదర్శన సుస్థిర భవిష్యత్తు పట్ల మన దేశ నిబద్ధతను చాటుతుంది.

**అహ్మదాబాద్‌లో ప్రధాన మంత్రి**

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ప్రధాన మంత్రి రూ.8000 కోట్లకు పైగా విలువ గల పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభం, శంకుస్థాపన చేస్తారు.

సమఖియాలీ –గాంధీధామ్, గాంధీధామ్ – ఆదిపూర్ రైల్వే లైన్లను నాలుగు లైన్లుగా విస్తరించడం, అహ్మదాబాద్‌లోని ఎఎమ్‌సిలో ఐకానిక్ రోడ్ల అభివృద్ధి, బక్రోల్, హతీజాన్, రామోల్, పంజర్పోల్ జంక్షన్‌లపై ఫ్లైఓవర్ వంతెనల నిర్మాణంతో పాటు పలు కీలక ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేయనున్నారు.

30 మెగావాట్ల సోలార్ సిస్టమ్‌ను ప్రధాని ప్రారంభించనున్నారు. కచ్‌లోని, కచ్ లిగ్నైట్ థర్మల్ పవర్ స్టేషన్‌లో 35 మెగావాట్ల బీఈఎస్ఎస్ సోలార్ పీవీ ప్రాజెక్టును, అలాగే మోర్బి, రాజ్‌కోట్‌లలో 220 కిలోవోల్ట్ సబ్‌స్టేషన్‌లను కూడా ఆయన ప్రారంభిస్తారు.

ఆర్థిక సేవల క్రమబద్ధీకరణ కోసం రూపొందించిన అంతర్జాతీయ ఆర్థిక సేవా కేంద్రాల సంస్థ సింగిల్ విండో ఐటి సిస్టమ్ (స్విట్స్)ని ప్రధాన మంత్రి ప్రారంభిస్తారు.

ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన–గ్రామీణ్ కింద 30,000లకు పైగా గృహాలను మంజూరు చేస్తారు. అలాగే ఈ గృహాల కోసం మొదటి విడత ఆర్థిక సాయాన్ని విడుదల చేసి, పీఎంఏవై పథకం కింద ఇళ్ల నిర్మాణాన్ని ఆయన ప్రారంభిస్తారు. పీఎమ్ఏవై పట్టణ, గ్రామీణ విభాగాల కింద పూర్తి చేసిన గృహాలను రాష్ట్రంలోని లబ్ధిదారులకు కూడా అందజేస్తారు.

ఇంకా, భుజ్ నుంచి అహ్మదాబాద్ వరకు భారతదేశపు మొదటి వందే మెట్రోను, అలాగే నాగ్‌పూర్ నుంచి సికింద్రాబాద్, కొల్హాపూర్ నుంచి పూణే, ఆగ్రా కంటోన్మెంట్ నుంచి బనారస్, దుర్గ్ నుంచి విశాఖపట్నం, పూణే నుంచి హుబ్బాల్లి వరకు గల మార్గాలలో పలు వందే భారత్ రైళ్లను, వారణాసి నుంచి ఢిల్లీకి మొదటి 20– కోచ్ వందే భారత్ రైలును ప్రధాని జెండా ఊపి ప్రారంభిస్తారు.

**భువనేశ్వర్‌లో ప్రధాన మంత్రి**

ఒడిశా ప్రభుత్వ ప్రతిష్మాత్మక పథకం 'సుభద్ర'ను భువనేశ్వర్‌లో ప్రధాని ప్రారంభించనున్నారు. ఇది ఒంటరి మహిళల కోసం రూపొందించిన అతిపెద్ద కీలక పథకం– సుభద్ర. ఈ పథకం ద్వారా 1 కోటి కంటే ఎక్కువ మంది మహిళలకు ప్రయోజనం కలుగుతుంది. ఈ పథకం కింద, 21–60 ఏళ్ల మధ్య వయస్సు గల అర్హులైన లబ్ధిదారులందరికీ 2024–25 నుంచి 2028–29 మధ్య 5 సంవత్సరాల వ్యవధిలో రూ 50,000 ఆర్థిక సాయం అందిస్తారు. రెండు సమాన వాయిదాలలో సంవత్సరానికి రూ. 10,000 చొప్పున ఆధార్–అనుసంధానితమైన, డీబీటీ అనుసంధానితమైన లబ్దిదారుల బ్యాంక్ ఖాతాకు నేరుగా నగదు జమ చేస్తారు. ఈ చారిత్రాత్మక సందర్భంలో, 10 లక్షల మందికి పైగా మహిళల బ్యాంకు ఖాతాల్లోకి నిధుల బదిలీని ప్రధాని ప్రారంభిస్తారు.

భువనేశ్వర్‌లో ప్రధాన మంత్రి రూ.2800 కోట్లకు పైగా విలువైన రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి వాటిని జాతికి అంకితం చేస్తారు. ఈ రైల్వే ప్రాజెక్టుల వల్ల ఒడిశాలో రైల్వే మౌలిక సదుపాయాలు మెరుగవడంతో పాటు ఈ ప్రాంత అభివృద్ధి, కనెక్టివిటీ మెరుగవుతుంది. అలాగే రూ. 1000 కోట్లకు పైగా విలువైన జాతీయ రహదారుల ప్రాజెక్టులకు కూడా ఈ సందర్భంగా ఆయన శంకుస్థాపన చేయనున్నారు.

పీఎమ్ఏవై–జీ పథకం కింద 14 రాష్ట్రాలకు చెందిన సుమారు 13 లక్షల మంది లబ్ధిదారులకు తొలి విడత సహాయాన్ని ప్రధాన మంత్రి విడుదల చేస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా పీఎమ్ఏవై (గ్రామీన్, అర్బన్) పథకం కింద దేశవ్యాప్తంగా 26 లక్షల మంది లబ్ధిదారుల కోసం గృహ ప్రవేశ వేడుకలు నిర్వహించనున్నారు. పీఎమ్ఏవై (గ్రామీన్, అర్బన్) లబ్ధిదారులకు వారి ఇంటి తాళాలను ప్రధాన మంత్రి అందజేస్తారు. పీఎమ్ఏవై–జీ పథకం కింద అదనపు కుటుంబాల సర్వే కోసం ఆవాస్ ప్లస్ 2024 యాప్‌ను కూడా ఆయన ప్రారంభించనున్నారు. అలాగే, ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన ? అర్బన్ (పీఎమ్ఏవై–యూ) 2.0 కార్యాచరణ మార్గదర్శకాలను ప్రధాన మంత్రి విడుదల చేస్తారు.

# మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మల్లు నందిని



ఖమ్మం, సెప్టెంబర్ 15 : (నేటినిజం ప్రతినిధి): కొనిజర్ల మండలం అమ్మపాలెం గ్రామంలో శ్రీ రామ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించినటు వంటి మహా అన్నదాన కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క చేతులమీదుగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అభ్యర్థి వేజెండ్ల సాయి కుమార్, మండల యువ నాయకులు వాంకుడోత్ అనిల్, మాజీ ఎంపిటీసి అనూష, మండల ఉపాధ్యక్షులు షేక్ మస్తాన్, రాజ్యాతండా ఉపసర్పంచ్ బానోత్ నాగేశ్వరావు, సితారాములు, కోటిగురుస్వామి, రామారావు, రాము, భరత్, సూర్య, ఉపేందర్, వీరన్న, సైదులు, నాగరాజు, మోహన్ రావు, ప్రభాకర్, పాపా, బాసు, వెంకన్న, రవి, భవన్, శ్రీను, రాము, దాము ప్రణయ్, లాలు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కోసం అన్నిచర్యలు, నిర్ణయాలు తీసుకుంటాం: ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15 :రైతుల ఆదాయాన్ని పెంచేందుకు, రైతాంగ సంక్షేమం కోసం గ్రామీణ ఉపాధి సృష్టి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.

వ్యవసాయ ఆదాయాన్ని, గ్రామీణ ఉపాధిని పెంపొందించే లక్ష్యంతో ఇటీవల తీసుకున్న నిర్ణయాలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రస్తావిస్తూ, ఉల్లి ఎగుమతి సుంకం తగ్గింపు, వంటనూ నెలపై దిగుమతి సుంకం పెంపు వంటి నిర్ణయాలు మన ఆహార ఉత్పత్తిదారు లకు ఎంతో మేలు చేస్తాయని అన్నారు. ఈ నిర్ణయాల వల్ల వారి ఆదాయం పెరగడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని అన్నారు.

దేశ ఆహార భద్రత కోసం రేయింబవళ్లు శ్రమిస్తోన్న రైతు సోదరసోదరీమణుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నాం. ఉల్లి ఎగుమతి సుంకం తగ్గించడం లేదా వంట నూనెల దిగుమతి సుంకం పెంచడం వంటి అనేక నిర్ణయాలు మన అన్నదాతలకు గొప్ప ప్రయోజనాలను చేకూరుస్తాయి. దీనివల్ల వారి ఆదాయం పెరగడమే కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి."

# ఎక్కడ గండ్లు పడలేదు.. పుకార్లు నమ్మవద్దు : కలెక్టర్ సృజన

విజయవాడ, సెప్టెంబర్ 15 : బుడమేరు కాలువలకు మళ్లీ గండ్లు పడ్డాయి అన్న వార్త నగరవాసుల వెన్నులో వణుకు పుట్టిస్తోంది. శనివారం సాయంత్రం నుండి సోషల్ మీడియాతో పాటు పలు సామాజిక మాధ్యమాలలో బుడమేరుకు భారీ వరద నీరు వచ్చింది,

గండ్లు పడ్డాయి, విజయవాడకు మళ్ళీ ముంపు తప్పదు అంటూ విస్తృతంగా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన స్పందించారు.

బుడమేరు కాల్వకు ఎక్కడ ఎటువంటి గండ్లు పడలేదని, ప్రస్తుతం బుడమేరు కాలువలో వెయ్యిసిక్కుల నీటి ప్రవాహం మాత్రమే ఉందని తెలిపారు. కావాలని కొందరు అసత్య ప్రచారాలను సోషల్ మీడియా ద్వారా చేస్తున్నారని ఇటువంటి పుకార్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. బుడమేరు కాలువకు ఎక్కడ ఎటువంటి గండ్లు పడలేదని, ప్రమాదం లేదని ప్రస్తుతం సింగనగర్, ఆర్‌ఆర్ పేట, మిల్క్ ప్రాజెక్టు తో పాటు నగరంలోని పలు ప్రాంతాలలో మైక్ ద్వారా అధికారులు విస్తృత ప్రచారం చేయించి ప్రజల్లో ధైర్యాన్ని నూరుపోస్తున్నారు.

# డాక్టర్లు కావాలి - మంత్రి సత్య ప్రసాద్‌కు వినతి



అమరావతి, సెప్టెంబర్ 15 :పెనుగొండ నియోజకవర్గంలో పీహెచ్ సీలకు నూతన భవనాలు నిర్మించాలని, వైద్య సిబ్బందిని నియమించి మెరుగైన వైద్య సదుపాయలు కల్పించాలని రాష్ట్ర ఆరోగ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ను బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు.

శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం పాలసముద్రం సమీపంలో నాసన్ కంపెనీకి ఎదుట రెడ్ క్రాస్ సొసైటీకి కేటాయించిన భూమిని ఆదివారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ , బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత పరిశీలించారు.

త్వరగా చర్యలు చేపట్టి సకాలంలో నిర్మాణాలు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని ఈ సందర్భంగా మంత్రులు అన్నారు. బ్లడ్ బ్యాంకు, డయాలసిస్ , కాన్సర్ టెస్టింగ్ సదుపాయాలను ప్రజలకు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. పెనుకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని పీహెచ్ సీలకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని, నూతన బిల్డింగుల నిర్మాణం చేపట్టాలని మరింత వైద్య సిబ్బందిని నియమించాలని, వైద్యసేవల్ని మెరుగు పర్చాలని మంత్రి సత్య కుమార్ కి మంత్రి వినతిపత్రం అందజేశారు.

# అక్టోబర్ 2 వరకు 'స్వచ్ఛతా హీ సేవ 2024' ను 'స్వభావ స్వచ్ఛత - సంస్కార స్వచ్ఛత' అనే నినాదంతో నిర్వహించనున్న కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15 :సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు 'స్వభావ స్వచ్ఛత – సంస్కార స్వచ్ఛత' ఇతివృత్తంతో 'స్వచ్ఛతా హీ సేవ 2024 (ఎస్‌హెచ్ఎస్)'ను, ఆ తర్వాత అక్టోబర్ 2న స్వచ్ఛ భారత్ దినోత్సవాన్ని వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ నిర్వహించనుంది.

ప్రజా భాగస్వామ్యానికి పెద్దపీట వేస్తూ పారిశుద్ధ్యాన్ని ప్రతి ఒక్కరికి సంబంధించినదిగా మార్చేందుకు 'పూర్తి సమాజ బాధ్యత' విధానంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని ఈ ఏడాది నిర్వహించనున్నారు. శ్రమదానం, అవగాహన కార్యక్రమాలతో పాటు సఫాయి మిత్ర సురక్షా శిబిరాలను నిర్వహించడం, గుర్తించిన లక్షిత స్వచ్ఛతా యూనిట్లను (సీటీయూ– క్లీన్‌నెస్ టార్గెట్ యూనిట్లు) పూర్తిగా శుభ్రంగా మార్చటం వంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నారు. సాధారణ పారిశుధ్య పనుల్లో భాగంగా శుభ్రం చేయటం కష్టమైన.. పర్యావరణ, ఆరోగ్య, పరిశుభ్రతకు సంబంధించి ప్రమాదాలను కలిగించే, తరచుగా నిర్లక్ష్యానికి గురయ్యే చెత్త ప్రదేశాలైన ఈ సీటీయూలపై వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ ప్రత్యేకంగా దృష్టి సారించనుంది.

ఎస్‌హెచ్ఎస్ 2024లో వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖకు చెందిన వ్యవసాయ, రైతు సంక్షేమ విభాగం చురుగ్గా పాల్గొననుంది.

దేశవ్యాప్తంగా ఈ విభాగం కింద ఉన్న, అనుసంధానంగా పనిచేస్తున్న, స్వతంత్ర కార్యాలయాలు, పీఎస్‌యూలు, క్షేత్ర స్థాయి కార్యాలయాలలో 400కు పైగా స్వచ్ఛతకు సంబంధిత కార్యకలాపాలను చేపట్టాలని ఈ శాఖ ప్రతిపాదించింది.

# సాంకేతిక లోపంతో ముంబై- దోహా విమానం నిలిపివేత.. ప్రయాణికుల నిరసన..!

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15 : ముంబై నుంచి దోహా వెళ్లాల్సిన ఇండిగో విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో ఆదివారం ముంబై–దోహా విమాన సర్వీసు బయలుదేరడానికి నాలుగు గంటలకు పైగా సమయం పట్టింది. ఆదివారం ఉదయమే టేకాఫ్ కావాల్సిన 'ఇండిగో' విమానం లో సాంకేతిక లోపం రావడంతో మరమ్మత్తు పనులు చేపట్టారు. దీంతో ప్రయాణికులు విమానం లోపలే నాలుగు గంటలకు పైగా కూర్చుండి పోయారు. రాత్రి 8 గంటలకు ఈ విమానం టేకాఫ్ అవుతుందని ఇండిగో వర్గాలు తెలిపాయి.

పలు దఫాలు విమానం టేకాఫ్ కావడానికి చర్యలు తీసుకున్నా.. ప్రొసీజరల్ జాప్యం వల్ల చివరకు ఆగిపోవాల్సి వచ్చిందని ఇండిగో యాజమాన్యం ఓ ప్రకటనలో తెలిపింది. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నట్లు పేర్కొంది. బాధిత ప్రయాణికులకు అవసరమైన సాయం అందించామని, భోజనం, స్నాక్స్ తదితర వసతులు కల్పించామని వివరించింది. ఆదివారం ఉదయం సాంకేతిక లోపంతో నాలుగు గంటలకు పైగా నిలిచిపోయిన విమానం నుంచి ప్రయాణికులను దింపేందుకు ఇమ్మిగ్రేషన్ అధికారులు అంగీకరించలేదని ఓ ప్రయాణికుడు 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశాడు.

# బీఆర్ఎస్‌వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ అరెస్టు

హైదరాబాద్, సెప్టెంబర్ 15 : బీఆర్ఎస్‌వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యలో స్థానికత నిర్ణయించటానికి జీవో నంబర్ 33ని ఉప సం హరించి, కౌన్సెలింగ్ నిర్వహించాలని డిమాండ్ చెస్తూ బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్ నుంచి మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడికి బయలుదేరారు..

వారిని పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అంతకు ముందు తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. మినిస్టర్స్ క్వార్టర్స్ ముట్ట డికి సిద్ధమైన బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, బీఆర్ఎస్ కార్యకర్తలకు మధ్య వాగ్వాదంచోటు చేసుకుంది .

# జగిత్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.. బైక్స్‌ను ఢీ కొట్టిన ప్రైవేట్ బస్సు ఇద్దరి మృతి

జగిత్యాల, సెప్టెంబర్ 15 : జగిత్యాలజిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదంచోటు చేసుకుంది. ఓ ప్రైవేట్ బస్సు ద్విచక్రవాహనాలను ఢీ కొట్టడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషాదకర సంఘటన జగిత్యాల రూరల్ మండలం పోలస వద్ద చోటు చేసుకుంది. రెండు ద్విచక్రవాహనాలను బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు స్పాట్స్ లోనే మృతి చెందగా.. మరో ఇద్దరు గాయపడ్డారు. పదేళ్ల బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి.కాగా, టూ వీలర్ పై నుంచి బస్సు వెళ్లడంతో మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా నుజ్జు నుజ్జు అయ్యాయి. బస్సు డ్రైవర్ పరారయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను జగిత్యాల జిల్లా హాస్పిటల్‌కు తరలించారు. మృతుల వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# హిందీ భాషా దినోత్సవ సందర్భంగా స్మారక తపాళా బిళ్ల విడుదల చేసిన కేంద్ర హోం, సహకార మంత్రి శ్రీ అమిత్ షా



న్యూఢిల్లీలోని భారత్ మండపంలో "రాజ్ భాష వజ్రోత్సవం" సందర్భంగా స్మారక తపాళా బిళ్లను విడుదల చేస్తున్న కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15 :జాతీయ అధికార భాషగా హిందీని స్వీకరించిన 75వ వార్షికోత్సవ సందర్భంగా ఈ రోజు దేశవ్యాప్తంగా హిందీ భాషా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. 1949, సెప్టెంబరు 14న కేంద్ర ప్రభుత్వం దేవనాగరీ లిపిలో గల హిందీ భాషను జాతీయ అధికార భాషగా చట్టసభల ద్వారా తీర్మానించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

హోం శాఖ ఆధ్వర్యంలోని అధికార భాషా విభాగం 1975లో ఏర్పాటైన నాటి నుంచి అధికారిక వ్యవహారాలలో హిందీ వాడకాన్ని ప్రోత్సహించడంలో ముఖ్య పాత్ర పోషించింది. ఈ గొప్ప మైలురాయిని చేరిన సందర్భానికి గుర్తుగా కేంద్ర హోం, సహకార మంత్రి శ్రీ అమిత్ షా నేడు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన అధికార భాషగా హిందీ-75 సంవత్సరాల వేడుకలో స్మారక తపాళా బిళ్లను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కేంద్ర సమాచార ప్రసారాలు, ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య ఎం. సింధియా మాట్లాడుతూ "ఈ రోజు హిందీ భాష భారత అధికార భాషగా 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని కేంద్ర హోం, సహకార మంత్రి శ్రీ అమిత్ షా విడుదల చేశారు. స్మారక తపాళా బిళ్లను భారతదేశ సంస్కృతి, చరిత్రను ముందుకు తీసుకెళ్లడంలో హిందీ భాష సహకారాన్ని ఈ తపాళా బిళ్ల గుర్తుచేస్తుంది. అలాగే నూతన, వికసిత్ భారత్ నిర్మాణంలో హిందీ భాష పాత్రను తెలియజేస్తుంది. దేశంలో అలాగే ప్రపంచవ్యాప్తంగా ఐక్యత, శాంతి స్థాపనలో 'హిందీ' ప్రాముఖ్యత గురించి ఈ తపాళా బిళ్ల మనకు గుర్తు చేస్తూనే ఉంటుందని నేను కచ్చితంగా భావిస్తున్నాను. జై హిందీ!" అని పేర్కొన్నారు.

దేశాన్ని ఏకం చేయడంలో అలాగే విభిన్న భాషా వర్గాలకు సేవ చేయడంలో హిందీ భాష నిరంతర సహకారానికి ఈ స్మారక తపాళా బిళ్ల తగిన గౌరవ సూచిక అవుతుంది. ఇది గత 75 సంవత్సరాలుగా దేశ పరిపాలన, సాంస్కృతిక రంగాలలో హిందీ భాష ప్రయాణాన్ని సూచిస్తుంది.

# స్మార్ట్ కిడ్జ్ ఆధ్వర్యంలో ఘనంగా సరస్వతీ పూజ

## - సరస్వతి దేవి ఆశీస్సులు కోసం చిన్నారుల ప్రత్యేక పూజలు



ఖమ్మం, సెప్టెంబర్ 15 : (నేటినిజం ప్రతినిధి): స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో ఆదివారం బ్యాంక్ కాలనీలోని శ్రీ సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో చిన్నారులకు సరస్వతీ పూజ సాంప్రదాయ సిద్ధంగా నిర్వహించారు.

గణేష్ మండపంలో అర్చకులు చిన్నారుల చేత అక్షరాలు దిద్దించి సరస్వతీమాతకు, గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. దాదాపు 150మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేసి వేదమంత్రాలతో సాంప్రదాయకరంగా పూజలతో చిన్నారులకు దీవెనలు అందించారు. ఈ అక్షరాభ్యాస క్రతువుకు కావలసిన పూజా సామాగ్రిని స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య అందజేశారు. ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ కార్పొరేటర్ మోతారపు శ్రావణి-సుధాకర్, మహిళా భక్తులు, డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ...గణేష్ ఉత్సవాలు ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతనను పెంపొందిస్తున్నాయని ప్రజల్లో ఐక్యతను సహకార గుణాన్ని, సమిష్టి భావనను వెల్లివిరిసేలా ప్రతిబింబిస్తున్నాయన్నారు. పూజ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ మోతారపు సుధాకర్, భాస్కర రావు, సతీష్, మధు, నవీన్, ప్రసాద్, విజయకుమారి, తదితరులున్నారు.

# పౌరులందరికీ సరసమైన ధరల్లో, అందుబాటులో అత్యాధునిక చికిత్సలను అందించే దిశగా కీలక విజయం: శ్రీ జేపీ నడ్డా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15 :భారత క్లినికల్ పరిశోధనలకు సంబంధించి విస్తారిత వ్యవస్థను బలోపేతం చేసే దిశగా భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) మానవుల్లో మొదటి విడత క్లినికల్ ప్రయోగాల కోసం వివిధ సంస్థలతో అంగీకార ఒప్పందం(ఎంఓఏ) చేసుకుంది. నాలుగు ఆశాజనక అణువుల (ప్రామిసింగ్ మాలిక్యూల్స్) కోసం మానవుల్లో మొదటి సారి చేసే క్లినికల్ ప్రయోగాల కోసం ఈ ఒప్పందాలు జరిగాయి. మల్టిపుల్ మైలోమా వ్యాధికి సంబంధించిన ఒక పరమాణువు పరిశోధన కోసం ఆరిజీన్ ఆంకాలజీ కంపెనీతోనూ, జైకా టీకా అభివృద్ధి కోసం ఇండియన్ ఇమ్యునోలాజికల్స్ సంస్థతోనూ, సీజనల్ ఇన్‌ఫ్లూయంజా వైరస్ వ్యాక్సిన్ ప్రయోగాల కోసం మైన్వాక్స్ సంస్థతోనూ, దీర్ఘకాలిక లింఫోసైటిక్ లుకేమియాకు సంబంధించిన సీఏఆర్-టీ సెల్ చికిత్స అధ్యయనం కోసం ఇమ్యునోయాక్ట్ కంపెనీతో- పరస్పర సహకరించుకునేందుకు ఈ ఒప్పందాలు చేసుకున్నాయి. కొత్త రకం ఔషధ చికిత్సల అభివృద్ధిలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలబెట్టే దిశగా ఈ ఒప్పందం ఒక కీలకమైన అడుగుగా చెప్పుకోవచ్చు.

ప్రముఖ పరిశ్రమ, పరిశోధనా సంస్థలతో ఐసీఎంఆర్ చేసుకున్న ఈ వ్యూహాత్మక ఒప్పందాన్ని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ జేపీ నడ్డా ప్రశంసించారు. పౌరులందరికీ సరసమైన ధరల్లో, అత్యాధునిక చికిత్సలను అన్వేషించడంలో ఇది ఒక కీలక విజయమని ఆయన అన్నారు. వైద్యారోగ్య రంగ ఆవిష్కరణల్లో ప్రపంచ నాయకత్వ స్థాయికి భారత్ ఎదగడానికి ఇది దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.

సరికొత్త మార్పులను తేగలిగిన ఈ ప్రాజెక్టు గొప్పతనం గురించి ఆరోగ్య పరిశోధన విభాగం కార్యదర్శి, ఐసీఎంఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బహ్ల్ ప్రస్తావించారు. "భారతదేశంలో క్లినికల్ పరిశోధనను ముందుకు తీసుకెళ్లే విషయంలో మా నిబద్ధతను ఈ వ్యూహాత్మక ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం ప్రతిబింబిస్తుంది. దేశీయంగా అణువుల అభివృద్ధి, అత్యాధునిక చికిత్సలను ప్రోత్సహించడంలో మొదటి విడత క్లినికల్ ప్రయోగాల మౌలిక సదుపాయలను ఏర్పాటుచేయటం చాలా కీలకం. సరసమైన ధరల్లో ఆరోగ్య సంరక్షణ పరిష్కారాల అభివృద్ధిలో భారత్ ముందంజలో ఉందని నిర్ధారించుకుంటూ ఈ వ్యవస్థను మరింత విస్తరించాలనేది మా లక్ష్యం" అని అన్నారు.

మొదటి విడత క్లినికల్ ప్రయోగాల కోసం వ్యవస్థాగత అనుబంధాలను ఏర్పాటు చేసుకోవటం, ఇంటెంట్ నెట్‌వర్క్, మెడ్‌టెక్ మిత్ర వంటి ఐసీఎంఆర్ కార్యక్రమాల విస్తృత ప్రభావాన్ని డాక్టర్ బహ్ల్ ప్రధానంగా ప్రస్తావించారు. ఇవి వికసిత్ భారత్ అనే ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా ఉన్నాయన్నారు. భారత్ బయోటెక్ సహకారంతో కొవాగ్జిన్ అభివృద్ధిలో ఐసీఎంఆర్ కీలక పాత్ర పోషించడాన్ని చూస్తే, అందరికీ సరసమైన ధరల్లో, అందుబాటులో ఉండే ఆరోగ్య సంరక్షణ పట్ల సంస్థ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు.

మొదటి విడత క్లినికల్ ప్రయోగాల కోసం ఐసీఎంఆర్ వ్యవస్థాగత అనుబంధాల కోసం భారత్‌లో వ్యూహాత్మకమైన నాలుగు సంస్థలు ఉన్నాయి. అవి: ముంబయిలోని కేఈఎంహెచ్, జీఎస్ఎంసీ, నవీ ముంబయిలోని ఏసీటీఆర్ఈసీ, కట్టంకుళత్తూర్‌లోని ఎస్ఆర్ఎం ఎంసీహెచ్, చండీగఢ్‌లోని పీజీఐఎంఈఆర్. ఇవి ఢిల్లీలోని ఐసీఎంఆర్ ప్రధాన కార్యాలయంలో ఉన్న కేంద్ర సహకార విభాగం సమన్వయంలో పని చేస్తాయి. ప్రారంభ దశ క్లినికల్ ప్రయోగాలు నిర్వహించే సామర్థ్యాన్ని భారత్‌కు అందించేందుకు, మెరుగుపరిచేందుకు ఈ వ్యవస్థ ఉపయోగపడుతుంది. ప్రతి ప్రయోగ కేంద్ర వద్ద కార్యకలాపాలు సజావుగా, సమర్థవంతంగా జరిగేలా అవసరమైన మౌలిక సదుపాయాలు, ప్రత్యేక మానవ వనరులు ఉంటాయి.

కీలక పారిశ్రామిక సంస్థలతో ఐసీఎంఆర్‌కు ఉన్న సహకారాన్ని ఈ ఒప్పందం మరింత బలోపేతం చేస్తుంది. ఇది దేశంలో క్లినికల్ ప్రయోగాల వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు, ప్రారంభ దశ ప్రయోగాల నుంచి మార్కెటింగ్ వరకు కొత్త మందులను అభివృద్ధి చేసే సామర్థ్యాన్ని పెంపొందించడానికి, తద్వారా అంతర్జాతీయ వనరులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు.. అంతిమంగా అందరికీ సరసమైన, అధిక-నాణ్యతగల ఆరోగ్య సంరక్షణ మిషన్‌ను నడిపించడానికి సంస్థకు ఉన్న అంకితభావాన్ని తెలియజేస్తోంది.






# సబ్సిడీపై ఉల్లి రిటైల్ విక్రయాలు కేంద్రం చొరవతో తగ్గుతున్న ధర

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15 :ఈ నెల అయిదో తేదీన మొబైల్ వ్యాన్లను జెండా ఊపి ప్రారంభించడంతో కిలో 35 రూపాయల సబ్సిడీ ధరకు ఉల్లి రిటైల్ అమ్మకాలు ప్రారంభమయ్యాయి. ఎన్‌సీసీ ఎఫ్, నాఫెడ్ లకు చెందిన దుకాణాలు, మొబైల్ వాహనాల ద్వారా ఢిల్లీ, ముంబయి నగరాల్లో ఉల్లి అమ్మకాలు ప్రారంభం కాగా, తరువాత చెన్నై, కోల్ కతా, పాట్నా, రాంచీ, భువనేశ్వర్, గౌహతి మొదలైన ఇతర ముఖ్యమైన ప్రాంతాలకు విస్తరించారు.

పెరుగుతున్న డిమాండ్ ను తీర్చడంతో పాటు ఉల్లి ధరలను మరింత తగ్గించడానికి, నిల్వలను, పంపిణీని పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ? కామర్స్ తోపాటు , కేంద్రీయ భండార్, సఫల్ దుకాణాలలో చిల్లర అమ్మకాలను విస్తరించడంతో పాటు, వినియోగదారులకు తక్కువ ధరలకు ఉల్లిపాయలు అందుబాటులో ఉంచడానికి పెద్ద మొత్తం అమ్మకపు వ్యూహాలను కూడా ప్రభుత్వం అమలు చేస్తోంది. ఢిల్లీ, ముంబయి, చెన్నై వంటి ప్రధాన నగరాల్లో ఇప్పటికే హోల్ సేల్ అమ్మకాలు ప్రారంభం అయ్యాయి. రాబోయే రోజుల్లో హైదరాబాద్, బెంగళూరు, కోల్ కతాలకు, అంతిమంగా అన్ని రాష్ట్రాల రాజధానులకు కూడా హోల్ సేల్ అమ్మకాలను విస్తరించనున్నారు. ఈసారి హోల్ సేల్ ఉల్లి తరలింపు రోడ్డు రవాణా, రైల్వే రెండింటి ద్వారా జరుగుతోంది. ఈ చొరవ, రవాణా, నిల్వ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు, వంట కోత అనంతర నష్టాలను కూడా తగ్గిస్తుంది.

మారుతున్న సరఫరా- డిమాండ్ పరిస్థితులు, ధరల ధోరణుల ఆధారంగా లక్ష్య, స్థిరమైన సరఫరాను నిర్ధారించడానికి వినియోగదారుల వ్యవహారాల శాఖ రాష్ట్ర ప్రభుత్వాల తో కలిసి పనిచేస్తోంది.

దేశవ్యాప్తంగా ప్రతి ఇంటికీ చౌకగా ఉల్లి లభించేలా చూడటమే ప్రభుత్వ అంతిమ లక్ష్యం. ఇందుకోసం ఉల్లి ధరలపై నిఘాను కొనసాగించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. వినియోగదారులపై మరింత ధరల భారం పడకుండా ధర ఎక్కువ ఉన్న చోట్ల పెద్దమొత్తంలో ఉల్లి లభ్యతకు చురుకైన నిర్ణయాలు తీసుకుంటోంది.

మెరుగైన చిల్లర, పెద్ద మొత్తం అమ్మకాల (రిటైల్, బల్క్ సేల్) వ్యూహాలతో పాటు అందుబాటులో ఉన్న 4.7 లక్షల మెట్రిక్ టన్నుల అదనపు నిల్వతోనూ, గత ఏడాదితో పోలిస్తే ఈ సారి పెరిగిన ఖరీఫ్ సాగు విస్తీర్ణంతోను రానున్న నెలల్లో ఉల్లి ధరలు పూర్తి అదుపులో ఉంటాయి.

# సీఎం రేవంత్ రెడ్డి ఇంకా టిడిపిలోనే ఉన్నారా.. కాంగ్రెస్ లో ఉన్నారా? : కెటిఆర్

హైదరాబాద్ సెప్టెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: కర్నాటకలో సంవత్సరంలో మూడుసార్లు పాల ధరను కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. ఏకంగా గంజాయి అమ్మడానికి పర్మిషన్ కావాలని హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అర్జీ పెట్టుకుందని చురకలంటించారు. వంద రోజులు, ఆరు గ్యారెంటీల డ్రామాలతో ఎన్ని రోజులు గడుపుతారని దుయ్యబట్టారు. అడ్డగోలు హామీలు, కల్లబొల్లి మాటలతో ఎన్ని రోజులు ప్రజలను మోసం చేస్తారని ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ ఎంఎల్ఎ పాడి కౌశిక్ రెడ్డి, పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు విసురుకున్న సంగతి తెలిసిందే. ఇద్దరు బిఆర్ఎస్ ఎంఎల్ఎల మధ్య జరిగిన మాటల యుద్ధాన్ని కాంగ్రెస్ ప్రభుత్వంపై నెడుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు అనడంతో కెటిఆర్ ట్వీట్ చేశారు. అతి తెలివి మంత్రి శ్రీధర్ బాబు లాజిక్ ప్రకారం సిఎం రేవంత్ రెడ్డి కూడా ఇంకా టిడిపిలోనే ఉన్నారా? కాంగ్రెస్ లో ఉన్నారా? అని కెటిఆర్ ప్రశ్నించారు. బిఆర్ఎస్ ఎంఎల్ఎ ఇళ్ల చుట్టు తిరిగి కాంగ్రెస్ కండువాలు కప్పుతున్నారని సన్నాసి ఎవరు?.. సిగ్గులేకుండా ఇంత నీతిమాలిన రాజకీయం ఎందుకు? అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ఎంఎల్ఎలను కాంగ్రెస్ లో ఎందుకు చేర్చుకున్నారని, తరువాత పదవులు పోతాయి అన్న భయంతో ఈ నాటకాలు ఎందుకు అని కెటిఆర్ అడిగారు. కాంగ్రెసోళ్లు ప్రలోభపెట్టి చేర్చుకున్న వాళ్లను తమ వాళ్లని చెప్పుకోలేని బాధను చూస్తే జాలి కలుగుతోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకుల అతి తెలివితో హైకోర్టును మోసం చేద్దాం అనుకుంటున్నారని, అన్నీ ప్రజలు గమనిస్తున్నారని కెటిఆర్ దుయ్యబట్టారు.

# శాస్త్రసాంకేతికాభివృద్ధికి ఊతం ఇస్తున్న ఇంజనీర్లు

## - జాతీయ ఇంజనీర్ల దినం సమావేశంలో వక్తలు



హైదరాబాద్, సెప్టెంబర్ 15 :నాటి పాత రాతి యుగం నుంచి నేటి డిజిటల్ యుగం వరకు మానవాళి అభివృద్ధి చేసిన శాస్త్రసాంకేతిక అభివృద్ధిలో సింహ భాగం ఇంజనీరింగ్ విభాగాలదే అని ప్రవాసీ రెడ్డి పేరెంట్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కడారు అనంతరెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ రోజు కరీంనగర్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'జాతీయ ఇంజనీర్స్ దినం' కార్యక్రమంలో మాట్లాడుతూ అత్యుత్తమ సివిల్ ఇంజనీర్‌గా విశిష్ట సేవలు అందించిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితం భారతీయులందరికీ గర్వకారణమని తెలిపారు. భారత జాతికి విశ్వేశ్వరయ్య చేసిన సేవలు నేటికీ మనకు ఊపిరిగా నిలుస్తున్నాయని కొనియాడారు. భారత రత్న, ఫాదర్ ఆఫ్ మాడ్రన్ మైసూర్, సర్, నైట్‌వుడ్ లాంటి వలు ప్రతిష్టాత్మక పురస్కారాలు పొందిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య నేటి యువ భారతీయులకు, ముఖ్యంగా యువ ఇంజనీర్లకు దారి దీపంగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు ఇంజనీర్ సిహెచ్ బుచ్చి రెడ్డి, టి లోకేశ్వర్ రెడ్డి దంపతులను గౌరవ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కడారు అనంత రెడ్డి, డా బుర్ర మధుసూదన్ రెడ్డిలతో పాటు డా: ఎంఎన్ రెడ్డి, సిహెచ్ రాజి రెడ్డి, సిహెచ్ రమేష్ రెడ్డి, బండ కిషన్ రెడ్డి, పి. వెంకట రెడ్డి తదితర సభ్యులు పాల్గొని ఇంజనీర్లను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సిఎం పదవికి రాజీనామా చేస్తా.. ఎన్నికలు నిర్వహించండి

## -కేంద్రానికి కేజ్రీవాల్ సవాల్

న్యూ ఢిల్లీ సెప్టెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );నవంబర్ లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని కేంద్రానికి ఆప్ చీఫ్, ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సవాల్ విసిరారు. రెండు రోజుల్లో సీఎం పదవికి రాజీనామా చేస్తానని.. నా భవిష్యత్ ను ఓటర్లే నిర్ణయిస్తారని అన్నారు. ఆదివారం ఓ కార్యక్రమంలో సిఎం కేజ్రీవాల్ మాట్లాడుతూ.. మహారాష్ట్రతోపాటు ఢిల్లీలోనూ నవంబర్ లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఎన్నికల వరకు మరొకరు తన స్థానంలో సీఎంగా ఉంటారని చెప్పారు. తాను అగ్నిపరీక్షను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని..తాను నిజాయితీగా ఉన్నానని మీరు భావిస్తేనే మీరు నాకు ఓటు వేయండని ఢిల్లీ ప్రజలనుద్దేశించి అన్నారు.ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో అరెస్టై జైలులో ఉన్న కేజ్రీవాల్ కు రెండు రోజుల క్రితం సుప్రీంకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. సిఎం కార్యాలయానికి వెళ్లొద్దని.. ఎలాంటి అధికారిక ఫైల్స్ పై సంతకాలు చేయకూడదని సుప్రీంకోర్టు కేజ్రీవాల్ ను ఆదేశించింది. ఈ క్రమంలో అరవింద్ కేజ్రీవాల్ సిఎం పదవికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

# ప్రతిమా కిడ్జీ స్కూల్లో ఘనంగా గ్రీన్ డే సెలబ్రేషన్స్



ఖమ్మం, సెప్టెంబర్ 15 : (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరం మమత హాస్పిటల్ రోడ్ నందు గల ప్రతిమా కిడ్జీ స్కూల్లో గ్రీన్ డే సెలబ్రేషన్స్ ఘనంగా జరిగాయి. ఈ వేడుకలో భాగంగా పిల్లలు వివిధ రకాలైన దుస్తులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తల్లిదండ్రులు పిల్లలను ఆకుపచ్చని దుస్తులతో కూరగాయలు, పండ్ల వేషధారణలతో అలంకరించారు. పిల్లలు వివిధ రకాలైన రంగు రంగుల వేషధారణలతో ఆకట్టుకొని అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో స్కూలు యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

# పచ్చదనం పరిరక్షణ ప్రధాన కార్యక్రమాల నేపథ్యంలో ఎన్ఎల్‌సీ ఇండియా కార్పొరేట్ ప్రణాళిక-2030, విజన్ 2047లో మార్పులు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15 :బొగ్గు-గనుల శాఖ కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి అందించిన మార్గదర్శకత్వంలో కర్బన ఉద్గారాలు తగ్గించుకునే దిశగా భారతదేశం పయనిస్తోంది. భారతదేశం సిఓపి-26 కట్టుబాటు ప్రకారం తన అభివృద్ధి లక్ష్యాల సాధన ప్రక్రియలో కర్బన ఉద్గారాలను తగ్గించడానికి కృషి చేయాలి. మన దేశం 2030 వ సంవత్సరానికల్లా 500 గిగావాట్ (జిడబ్ల్యు) మేరకు శిలాజేతర ఇంధన ఉత్పాదన సామర్థ్యానికి చేరుకోవాలని సంకల్పించుకున్నది. బాధ్యత కలిగిన కేంద్ర ప్రభుత్వరంగ సంస్థగా ఎన్ఎల్‌సీ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎల్‌సీఐఎల్) ఇటు ఇంధన భద్రతను, స్థిరత్వాన్నీ దృష్టిలో పెట్టుకుని 2030వ సంవత్సరానికల్లా తన మొత్తం విద్యుదుత్పాదన సామర్థ్యాన్ని మూడు రెట్లు పెంచుకొనేందుకు ప్రణాళికలు వేస్తోంది.

సంస్థ మొత్తం సామర్థ్యంలో 50 శాతం సామర్థ్యాన్ని పునరుత్పాదక ఇంధన వనరుల ద్వారా దక్కించుకోవాలని భావిస్తోంది. ఇందులో భాగంగా సంస్థ పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని 1.43 జిడబ్ల్యు నుంచి 10.11 జిడబ్ల్యుకు పెంచుకోవలసి ఉంటుంది.

ఈ ప్రణాళిక అమలుకు సంస్థ పునరుత్పాదక రంగంలో దాదాపు రూ.50,000 కోట్లు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. ఈ ప్రణాళిక భారతదేశ ప్రతిపాదిత పునరుత్పాదక ఇంధన లక్ష్యాన్ని సమర్థించడంతో పాటు 2070వ సంవత్సరాని కల్లా 'శుద్ధ శూన్య' ('నెట్ జీరో') ఉద్గారాల బృహత్ లక్ష్యాన్ని చేరుకోవడంలో సైతం సంస్థ తన వంతుగా తోడ్పడుతుంది. ఈ సవరించిన లక్ష్యం- సిఓపి 26 శిఖరాగ్ర సమావేశం సందర్భంగా వాతావరణ మార్పు దిశగా భారతదేశం చేసిన వాగ్దానంలో భాగంగా అమలుపరుస్తున్న ''పంచామృత్'' కార్యక్రమానికి అనుగుణంగా ఉన్నది.

పునరుత్పాదక ఇంధన ఉత్పాదనపై ఎన్ఎల్‌సీఐఎల్ ప్రత్యేకంగా దృష్టి సారించి తన పూర్తి యాజమాన్యంలో ఎన్ఐజిఇఎల్ (ఎన్ఎల్‌సీ ఇండియా గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్) పేరుతో ఒక అనుబంధ సంస్థను ఏర్పాటు చేసింది. ఈ అనుబంధ సంస్థ కంపెనీ పునరుత్పాదక ఇంధన రంగంలో ప్రముఖ పాత్రను పోషించడానికి సిద్ధంగా ఉంది. ప్రస్తుతానికి 2 జీడబ్ల్యు సామర్థ్యం కలిగిన పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి పనులు వేగిరం సాగుతున్నాయి. ఎన్ఐజిఇఎల్ పోటీ ప్రధానమైన వేలంలో పాల్గొంటూ హరిత ఇంధన రంగంలో అందివచ్చే సరికొత్త అవకాశాలను ఉపయోగించుకోవడం ద్వారా పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి ప్రక్రియను విస్తరించాలనుకుంటోంది. ఈ విస్తరణ అమలైన అనంతరం సంప్రదాయిక ఇంధన వనరులపై భారతదేశం ఆధారపడడం తగ్గుతుంది. విద్యుదుత్పత్తి విషయంలో పాత విధానాల నుంచి కొత్త విధానాలకు దేశం మారినట్లుగా అవుతుంది. బొగ్గు దిగుమతులు కూడా తగ్గుతాయి. దీనికి అదనంగా, దేశవ్యాప్తంగా విద్యుత్తు సరఫరా నిరంతరాయంగా ఉండేటట్లు చూడడంలో సైతం ఇది సహాయకారి కాగలదు.

ఎన్ఎల్‌సీఐఎల్ తన విద్యుదుత్పత్తి మొత్తంలో పునరుత్పాదక ఇంధన వాటాను 2030వ సంవత్సరాని కల్లా 50 శాతంగా ప్రతిపాదించగా, ఆ వాటా ను 2047వ సంవత్సరాని కల్లా 77 శాతానికి చేర్చాలని భావిస్తోంది. అదే జరిగితే, 2070 కల్లా నెట్ జీరో స్థాయికి చేరుకొనేందుకు అవకాశం ఉంటుంది. 2030వ సంవత్సరం అనంతర కాలంలో ఇంధన రంగ ముఖచిత్రం అనేక మార్పులకు లోనయ్యే ఆస్కారం ఉండడంతో, ఎన్ఎల్‌సీఐఎల్ కొత్తగా అదనపు థర్మల్ విద్యుదుత్పత్తి గురించి ఆలోచించడం లేదు. ఇప్పటికే పని చేస్తున్న థర్మల్ విద్యుత్తు కేంద్రాల్లో ఉద్గారాలను తగ్గించడం కోసం నవకల్పనలు కీలక పాత్రను పోషించి, ఈ రంగంలో మార్గదర్శక పాత్రను వహించనున్నాయి.

# అంతర్జాతీయ మార్కెట్లో భారత ఆర్గానిక్ ఉత్పత్తులు

## లులూ గ్రూప్ ఇంటర్నేషనల్‌తో అపెడా ఒప్పందం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15 :కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖకు అనుబంధంగా పని చేస్తున్న వ్యవసాయ, శుద్ధి చేసిన ఆహార ఉత్పత్తుల ఎగుమతుల అభివృద్ధి సంస్థ (అపెడా) మధ్య ప్రాచ్య, ఆసియా దేశాల్లో అగ్రగామి రిటైల్ వ్యాపార సంస్థ లులూ గ్రూప్ ఇంటర్నేషనల్‌తో (ఎల్ఎల్‌సి) ఒక అవగాహనా ఒప్పందంపై (ఎంఓయు) సంతకాలు చేసింది. యూఏఈ విదేశీ వాణిజ్య శాఖ సహాయ మంత్రి, ఆర్థిక మంత్రిత్వ శాఖలోని టాలెంట్ అట్రాక్షన్ అండ్ రిటెన్షన్ విభాగం తాత్కాలిక మంత్రి డాక్టర్ తని బిన్ అహ్మద్ అల్ జెయోది సమక్షంలో గత మంగళవారం ముంబయిలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ ఒప్పందంలో భాగంగా లులూ గ్రూప్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లోని (యూఏఈ) తమ విక్రయశాలల్లో అధీకృత భారత ఆర్గానిక్ ఉత్పత్తులను విక్రయిస్తుంది. అపెడా తన వంతుగా దేశంలోని రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్‌పీఓ), రైతు ఉత్పత్తిదారుల కంపెనీలు (ఎఫ్‌పీసీ), సహకార సంఘాలు–లులూ కంపెనీ మధ్య అనుసంధానతను కల్పిస్తుంది. దీని వల్ల భారత ఆర్గానిక్ ఉత్పత్తులకు ప్రపంచ స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి వస్తాయి.

ఆర్గానిక్ ఉత్పత్తుల జాతీయ కార్యక్రమం (ఎన్‌పిఓపి) కింద అధీకృత భారత ఆర్గానిక్ ఉత్పత్తులను లులూ తన భారీ విక్రయశాలల్లో ప్రత్యేక విభాగాల ఏర్పాటుకు ఈ ఎంఓయూ దోహదపడుతుంది. అలాగే ఉత్పత్తుల నమూనాలతో ప్రచార నిర్వహణ, వినియోగదారులతో ముఖాముఖి, వినియోగదారుల అభిప్రాయాల సేకరణ, కొనుగోలుదారులు–విక్రేతల సమావేశాల (బిఎస్ఎం), బి2బి సమావేశాల నిర్వహణ, ఆర్గానిక్ ఎగుమతుల ప్రోత్సాహానికి వాణిజ్య ప్రదర్శనల నిర్వహణ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తారు. భారత ఆర్గానిక్ ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలపై చైతన్యం కల్పిస్తారు. భారత ఎఫ్‌పీఓలు/ ఎఫ్‌పీసీలు/ సహకార సంఘాల సభ్యులకు యూఏఈలోని లులూ కంపెనీ మౌలిక వసతులను సందర్శించే అవకాశం కల్పిస్తారు. తద్వారా అంతర్జాతీయ రిటైల్ మార్కెట్లపై వారికి అవగాహన మరింతగా పెరుగుతుంది. భారత ఆర్గానిక్ ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా విస్తరించేందుకు ఈ భాగస్వామ్యం విశేషంగా దోహదపడుతుంది. భారత ఉత్పత్తిదారులు, ప్రపంచ దేశాల వినియోగదారుల మధ్య బలమైన అనుసంధానత ఏర్పడటం ద్వారా దేశంలో ఆర్గానిక్ వ్యవసాయ వృద్ధికి దోహదకారి అవుతుంది. భారత్ నుంచి నిర్దేశిత వ్యవసాయ, శుద్ధి చేసిన ఆహార ఉత్పత్తుల ఎగుమతులను ప్రోత్సహించే బాధ్యత అపెడా తీసుకున్నది. అలాగే దేశీయ ఆర్గానిక్ ఎగుమతుల నియంత్రణ వ్యవస్థ నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ ఆర్గానిక్ ప్రొడక్షన్ (ఎన్‌పిఓపీ) సచివాలయంగా కూడా అపెడా వ్యవహరిస్తుంది.

లులూ గ్రూప్‌నకు చెందిన హైపర్ మార్కెట్లు, రిటైల్ విక్రయశాలల విస్తృత నెట్‌వర్క్ ద్వారా భారత ఆర్గానిక్ ఉత్పత్తులకు ప్రాచుర్యం కల్పించేందుకు ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం సహాయకారి అవుతుంది.

## ఆహార ధాన్యాల సేకరణ, పంపిణీలో సమర్థత, జవాబుదారీతనాన్ని పెంచేందుకు ఆహార, ప్రజా పంపిణీ శాఖ, భారత ఆహార సంస్థ మధ్య అవగాహన ఒప్పందం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15 :2024–25 ఆర్థిక సంవత్సరానికి ఆహార ధాన్యాల సేకరణ, పంపిణీలో సమర్థత, జవాబుదారీతనాన్ని పెంపొందించడానికి కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ, భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) లు అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి.

ఆహార భద్రత కార్యకలాపాల నిర్వహణలో ప్రభుత్వ నిధుల వినియోగాన్ని సమర్థవంతంగా వినియోగించేందుకు ఉద్దేశించిన నిర్దిష్ట పనితీరు ప్రమాణాలు, (ఎఫ్‌సిఐ డిపోల పనితీరు ప్రమాణాలతో సహా) జవాబుదారీ చర్యలను ఈ అవగాహన ఒప్పందంలో పొందుపరిచారు. ఎఫ్‌సిఐ డిపోల పనితీరు ప్రమాణాలలో సామర్థ్య వినియోగం, నిర్వహణ నష్టాలు, భద్రతా చర్యలు, డిపోల వద్ద జరిగే వివిధ ప్రక్రియల ఆధునికీకరణ, ఆటోమేషన్ మొదలైన సామర్థ్యాలకు సంబంధించిన పరామితులు ఉన్నాయి.

ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడానికి, భారత ఆహార సంస్థ కార్యకలాపాలు, దాని డిపోల పనితీరును మొత్తంగా మెరుగుపరచడం ద్వారా ఆహార సబ్సిడీ నిధులను అత్యున్నత సామర్థ్యంతో నిర్వహించేలా చూసేందుకు కేంద్ర ప్రభుత్వ నిబద్ధతను ఈ అవగాహన ఒప్పందం ప్రతిబింబిస్తుంది.

ఆహారధాన్యాల క్రయవిక్రయాలు, నిల్వ, తరలింపు, రవాణా, పంపిణీ, అమ్మకాలు చేపట్టే ప్రాథమిక బాధ్యతతో 1964 ఆహార కార్పొరేషన్ల చట్టం (1964 చట్టం నెం.37) కింద 1965లో భారత ఆహార సంస్థ ఏర్పాటైంది. భారత ఆహార సంస్థ అనేది ఆహార, ప్రజా పంపిణీ శాఖ తరపున ప్రజలకు వివిధ సేవలను అందిస్తుం ది. ఈ సంస్థకు ఎటువంటి ఆదాయ వనరులు లేవు. పూర్తిగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే ఆహార సబ్సిడీ ద్వారా ఎఫ్‌సీఐ కి నిధులు సమకూరుతాయి. పెద్ద ఎత్తున జరిగే ఈ కార్యకలా పాల విషయంలో ఖర్చులను నియంత్రణ, ప్రతి పైసాకు పూచీకత్తు ఉండేలా చూడటం అత్యంత ఆవశ్యకం. తద్వారా సంస్థాగతంగా పనితీరును మెరుగుపరుచుకోవడమే కాక జవాబుదారీతనాన్ని కూడా ఆపాదించడానికి వీలవుతుంది.

# కరీంనగర్‌లో విజృంభిస్తున్న సెల్యూలైటిస్ వ్యాధి



కరీంనగర్ సెప్టెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); మొదట దురదతో ప్రారంభమై..క్రమంగా గాయంగా మారుతున్నది. ఇప్పటికే వందల కేసులు నమోదయ్యాయి. సెల్యూలైటిస్ అనే ఈ వ్యాధి సాధారణ బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షనే.. కానీ వ్యాధి తీవ్రతతో ప్రమాదకరంగా మారుతున్నది.

ప్రస్తుతం మంకీపాక్స్ అనే వైరస్ ప్రపంచవ్యాప్తంగా విజృంభిస్తోంది. దీని కారణంగా మరణాలు కూడా సంభవిస్తుండటంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ అన్ని దేశాలను అలర్ట్ చేసింది. ఇటీవల ఇండియాలోనూ ఓ మంకీ పాక్స్ కేసు నమోదు కావడంతో కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. అయితే.. తెలంగాణలోని కరీంనగర్ జిల్లాలో ఓ కొత్త వైరల్ ప్రజలను భయపెడుతోంది. ఈ చర్మ వ్యాధి ఎక్కువగా కాళ్లపై ప్రభావం చూపుతుంది.. నిర్లక్ష్యం వహిస్తే శరీర భాగాలకు సోకే ప్రమాదం ఉంది. సెల్యూలైటిస్ వ్యాధి ఎక్కువగా వర్షాకాలంలో వస్తుంది. ప్రతి ఏటా పదుల సంఖ్యలో ఉండే ఈ వ్యాధి బాధితులు ఈసారి వందల్లో ఉన్నారు. ఈ వ్యాధి సోకిన వారు వెంటనే చికిత్స చేయించుకుంటే మేలని డాక్టర్లు చెబుతున్నారు.

# వినాయక నిమజ్జన సమయంలో యువత అప్రమత్తంగా ఉండాలి

– గణేష్ శోభాయాత్ర ప్రశాంతంగా నిర్వహించాలి
– గణనాథులను దర్శించుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఖమ్మం, సెప్టెంబర్ 15 : (నేటినిజం ప్రతినిధి): వినాయక నిమజ్జనం సమయంలో యువత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర



రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

ఆదివారం ఖమ్మం నగరంలో పలు ప్రాంతాల్లో ప్రతిష్టించిన గణనాధుల ను రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దర్శించుకొని పూజలు చేశారు. మంత్రి ఖమ్మం నగరపాలక సంస్థ పరిధి గొల్లగూడెం రోడ్ లోని శ్రీ సత్యసాయి నగర్, శ్రీనివాస్ నగర్, ముస్తఫానగర్, విద్యా నగర్, టి.డి.పి.కార్యాలయం రోడ్, వి.డి.ఓస్ కాలని, ఎఫ్.సి.ఐ.గోడౌన్, ఖమ్మం రూరల్ లోని పెద్ద తండ, శ్రీరామ్ నగర్ కాలని–2 లోని గణేష్ మండపాల్లో ప్రతిష్టించిన గణనాథులను దర్శించి పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు నవరాత్రులుగా వినాయకున్ని భక్తిశ్రద్ధలతో పూజించారని, ఆ వినాయకుడు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలు అనేక ఆకాంక్షలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజల కోరికలు, ఆశలు నెరవేర్చేలా ఆ వినాయకుడు ప్రభుత్వానికి అవసరమైన శక్తి సామర్థ్యాలు అందించాలని, భగవంతుడైన వినాయకుని ఆశీస్సులు మనందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వినాయక నిమజ్జనాన్ని అందరు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వినాయక నిమజ్జనం సందర్భంగా యువత అప్రమత్తంగా ఉంటూ ప్రమాదాలను నివారించాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మిక్కిలినేని మంజుల నరేందర్, రాపర్తి శరత్, దొడ్డా నగేష్, నాయకులు తుళ్ళూరు బ్రహ్మయ్య, కొప్పుల చంద్ర శేఖర్, షేక్ మియా భాయ్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీస్ అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# 7వ జాతీయ భద్రతా వ్యూహాల సదస్సును ఢిల్లీ లో ప్రారంభించిన కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15 :కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా రెండు రోజుల జాతీయ భద్రతా వ్యూహాల సదస్సు - 2024 ను ఈ రోజు న్యూఢిల్లీలో ప్రారంభించారు. దీనికి ముందు అమరవీరుల స్థూపం వద్ద కేంద్ర హోంమంత్రి పుష్పగుచ్ఛం ఉంచి విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ పోలీస్/ ఇన్స్పెక్టర్ జనరల్స్ ఆఫ్ పోలీస్ (డిజిఎస్ పి/ఐజిఎస్ పి) వార్షిక సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడానికి ఎన్ సిఆర్ బి అభివృద్ధి చేసిన డిజిఎస్ పి/ఐజిఎస్ పి సమావేశ సిఫార్సుల డ్యాష్ బోర్డును కేంద్ర హోంమంత్రిప్రారంభించారు.

రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో జాతీయ భద్రతా సవాళ్లకు పరిష్కార మార్గాలపై రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, సీఏపీఎఫ్ లు, సీపీవోల పోలీసు ఉన్నతాధికారులతో చర్చించి రోడ్ మ్యాప్ ను రూపొందిస్తారు.

డిజిఎస్పి / ఐజిఎస్ పి సమావేశం సందర్భంగా జాతీయ భద్రతా వ్యూహాల సదస్సు నిర్వహించాలని ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ భావించారు. ప్రధాన జాతీయ భద్రతా సవాళ్లకు పరిష్కారాలను కనుగొనే లక్ష్యంతో జాతీయ భద్రతా సవాళ్లను నిర్వహించే సీనియర్ పోలీసు నాయకత్వం, అత్యాధునిక సాంకేతిక స్థాయిలో పనిచేస్తున్న యువ పోలీసు అధికారులు, ప్రత్యేక రంగాల డొమైన్ నిపుణుల మధ్య చర్చల ద్వారా ఈ లక్ష్యం సాధించాలని నిర్ణయించారు. డీజీఎస్ పి/ఐజీఎస్ పి కాన్ఫరెన్స్–2020 సందర్భంగా విస్తృత భాగస్వామ్యం కోసం హైబ్రిడ్ పద్ధతిలో సదస్సును నిర్వహించాలని ప్రధాని మోదీ నిర్దేశించారు.

భౌతిక, దృశ్య మాధ్యమాలను మేళవించి జరుగుతున్న ఈ సదస్సుకు దేశవ్యాప్తంగా 750 మందికి పైగా అధికారులు హాజరవుతున్నారు. ఢిల్లీలో జరుగుతున్నఈ సదస్సుకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రులు శ్రీ నిత్యానంద్ రాయ్, శ్రీ బండి సంజయ్ కుమార్, హోంశాఖ కార్యదర్శి శ్రీ గోవింద్ మోహన్, జాతీయ భద్రతా ఏజెన్సీల అదనపు / డిప్యూటీ అధికారులు, సిఎపిఎఫ్, సిపిఒల అధిపతులు హాజరవుతున్నారు. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల డీజీఎస్ పి లతో పాటు అత్యాధునిక సాంకేతిక స్థాయిలో పనిచేస్తున్న యువ పోలీసు అధికారులు, ప్రత్యేక రంగాలకు చెందిన డొమైన్ నిపుణులు ఆయా రాష్ట్రాల రాజధానుల నుంచిదృశ్యమాధ్యమ విధానంలో సదస్సులో పాల్గొన్నారు.

# ప్రభుత్వ టీవీ- దూరదర్శన్ కు 65 ఏళ్లు 2024

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15 :భారత ప్రజాసేవ ప్రసార సంస్థ దూరదర్శన్ ఈ ఏడాది 65వ వార్షికోత్సవాన్ని సగర్వంగా జరుపుకుంటోంది. 1959 సెప్టెంబర్ 15 న ప్రారంభమైనప్పటి నుండి, దూరదర్శన్ ఏకత, సంస్కృతి, చైతన్యం లక్ష్యంగా, జాతి గొంతుకగా భారతీయ మీడియాకు కేంద్ర బిందువుగా ఉంది.

ఢిల్లీలో ప్రయోగాత్మక ప్రసారాలతో ప్రారంభమైన దూరదర్శన్ ప్రపంచంలోనే అతిపెద్ద బ్రాడ్ కాస్టింగ్ సంస్థల్లో ఒకటిగా ఎదిగింది. దశాబ్దాలుగా, ఇది ప్రజా సేవ ప్రసారాల పట్ల తన నిబద్ధతను స్థిరంగా కొనసాగిస్తూనే సాంకేతికతను అందిపుచ్చుకోవడంలోనూ, ప్రేక్షకులకు చేరువ కావడంలోనూ గొప్ప మార్పులకు వేదికగా నిలిచింది. నలుపు–తెలుపు టెలివిజన్ రోజుల నుండి, డిజిటల్, ఉపగ్రహ ప్రసారాల ప్రస్తుత యుగం వరకు, మారుతున్న ప్రేక్షకుల అభిరుచులకూ, ప్రాధాన్యతలకూ అనుగుణంగా దూరదర్శన్ నిరంతరం కొత్తదనాన్ని సంతరించుకుంటూ వచ్చింది. నలుపు–తెలుపు ప్రసార కాలం నుంచి తన 6 జాతీయ చానళ్లు, 28 ప్రాంతీయ చానళ్లు, ఒక అంతర్జాతీయ ఛానల్ ద్వారా, ప్రాంతీయ భాషలకు పెద్దపీట వేస్తూ భాషల గొప్పదనాన్ని ప్రతిబింబించే ప్రసారాలు అందిస్తూ 35 ఛానెళ్ల వరకు విస్తరించిన దూరదర్శన్– అగ్రగామి ప్రజా సేవా ప్రసార సంస్థగా తన ప్రయాణాన్ని నిబద్ధతతో కొనసాగిస్తోంది.

65 సంవత్సరాల సేవ

గత 65 సంవత్సరాలలో, దూరదర్శన్ భారత సామాజిక–సాంస్కృతిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషించింది. భారతీయ ఇతిహాసాలయిన రామాయణం, మహాభారతం నుండి ప్రేక్షకులు ఎంతో ఇష్టపడిన చిత్రహార్, సురభి, హమ్ లోగ్ వరకు తరతరాలుగా అలరించిన కొన్ని అత్యంత ప్రసిద్ధ టెలివిజన్ షోలకు దూరదర్శన్ అందించింది.

సాంస్కృతిక మార్పులకు దూరదర్శన్ ఒక వేదికగా మారింది. దేశంలోని గ్రామీణ , పట్టణ ప్రాంతాలను ఒకదానికొకటి దగ్గర చేసింది. వివిధ విద్యా, సమాచార కార్యక్రమాల ద్వారా ప్రధానమైన సామాజిక సమస్యలపై అవగాహన కల్పించింది.

వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని "దిల్ సే దూరదర్శన్,డిడిఏ65" ప్రత్యేక కార్యక్రమం

65 వసంతాల విజయయాత్రను పురస్కరించుకుని, డీడీ నేషనల్ "దిల్ సే దూరదర్శన్,డిడిఏ65" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రసారం చేస్తోంది. ప్రఖ్యాత మాస్టర్ జైవీర్ బన్సాల్, వెంట్రిలోక్విస్ట్ అనిల్ సింగ్ నిర్వహించే ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఇంటర్నేషనల్ మెజీషియన్, మెంటలిస్ట్, గిన్నిస్ బుక్ అవార్డు గ్రహీత శ్రీ ప్రమోద్ కుమార్ వంటి ప్రముఖ కళాకారుల కార్యక్రమాలు ఉంటాయి. ప్రమోద్ కుమార్ అనేక రాష్ట్ర, జాతీయ అవార్డులను అందుకున్నారు. అలాగే ఇసుక చిత్రాల్లో దేశంలోనే పేరు గాంచిన కళాకారిణి (శాండ్ ఆర్టిస్ట్) శ్రీమతి మనీషా స్వర్ణకర్ కూడా ఈ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఐఐటీ బాంబే ఐడీసీ పూర్వ విద్యార్థిని అయిన మనీషా స్వర్ణకర్ 13 సంవత్సరాలుగా ఇసుక చిత్రకళను ప్రదర్శిస్తూ భారతదేశ మొదటి మహిళా 'శాండ్' కళాకారిణిగా ఖ్యాతి గాంచారు.

దిల్ సే దూరదర్శన్, డీడీఏ65 షోలో స్టార్ పెర్ఫార్మర్ అయిన శ్రీ కైలాష్ ఖేర్ పద్మశ్రీ అవార్డు గ్రహీత. తన అద్భుతమైన ప్రదర్శనతో దశాబ్దాలుగా ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన బాలీవుడ్ సంచలనం. ఆయన సంగీత శైలి భారతీయ జానపద సంగీతం, సూఫీ సంగీతం ద్వారా ఎక్కువగా ప్రభావితమైంది. దూరదర్శన్ షో రీల్ కోసం లెజెండరీ నటుడు శ్రీ మనోజ్ బాజ్ పాయ్ వాయిస్ ఓవర్ ఇచ్చారు.

దూరదర్శన్ 65వ వార్షికోత్సవం సందర్భంగా అద్భుత ప్రదర్శనలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసేందుకు డీడీ నేషనల్ చానెల్ సిద్ధమైంది. దూరదర్శన్ గొప్ప వారసత్వాన్ని చాటిచెప్పే ఈ కార్యక్రమం సెప్టెంబర్ 15 న ఉదయం 10.00 గంటలకు ప్రసారం అవుతుంది. తిరిగి అదే రోజు రాత్రి రాత్రి 8.00 గంటలకు పున:ప్రసారం చేస్తారు.

దేశం పట్ల నిబద్ధతకు పునరంకితం

ఈ అరుదైన సందర్భంలో దూరదర్శన్ భారతదేశంలోని ప్రతి పౌరుడికీ విశ్వసనీయమైన, అందుబాటులో ఉండే నాణ్యమైన కార్యక్రమాలను అందించాలనే తన లక్ష్యానికి పునరంకితం అవుతోంది. టెలివిజన్ నుండి మొబైల్ ఫోన్ల వరకు అన్ని వేదికల్లో ప్రేక్షకులను చేరుకో వడానికి దూరదర్శన్ ఎప్పటికప్పుడు సాంకేతిక పురోగతిని అందిపుచ్చు కుంటూనే ఉంది. ఇది వార్తలు, వినోదం, సమాచారం అందించే విశ్వసనీయ వనరుగా తన ప్రత్యేకతను నిలుపుకుంటూ కొనసాగుతోంది.

66వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న వేళ దూరదర్శన్ తన సృజనాత్మకత, సమ్మిళితం, ప్రేరణ ప్రయాణాన్ని కొనసాగించడానికి సిద్ధంగా ఉంది. తన సుసంపన్నమైన చరిత్ర, ప్రజాసేవ పట్ల అంకితభావంతో దూరదర్శన్ భారతదేశ వైవిధ్యం, వారసత్వం, పురోగతికి వెలుగు వైపుగా దారి చూపుతూనే ఉంటుంది.

# ఖమ్మం రోటరీ క్లబ్ లో ఘనంగా పువ్వాడ నాగేశ్వరరావు 86వ జన్మదిన వేడుకలు

ఖమ్మం, సెప్టెంబర్ 15 : (నేటినిజం ప్రతినిధి): మాజీ శాసనసభ్యులు, ప్రముఖ రాజకీయవేత్త, ఖమ్మం అభివృద్ధికి ఎంతో కృషి చేసిన పెద్దలు, రాజకీయ కురువృద్ధులు పువ్వాడ నాగేశ్వర రావు 86వ జన్మదినోత్సవం రోటరీ కమ్యూనిటీ సర్వీసెస్ సెంటర్, ఖమ్మం వారు ఘనంగా జరిపారు. ఆయన ప్రతి సంవత్సరం వారిజన్మదినోత్సవం నాడు అతని వయసునకు సమానం గా అంతమంది దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ పాదములను గత అనేక సంవత్సరాలుగా బహూకరిస్తున్నారు. అదే విధంగా ఈ సంవత్సరం కూడా ఆయన 86 వసంతములు పూర్తి చేసుకున్న శుభసందర్భంగా 86మంది పేద ప్రజలకు కృత్రిమ పాదములు ఉచితంగా బహూకరించారు. అందుకు అయ్యే ఖర్చు మొత్తం రూపాయలు మూడు లక్షల 44వేల రూపాయలను చెక్కు ద్వారా ఈ సమావేశంలో రోటరీ క్లబ్ ఖమ్మం వారికి అందించారు. ఈ జన్మదిన వేడుకలో వక్తలు వారి దాతృత్వాన్ని కొనియాడారు. వారు కుటుంబ సమేతముగా జన్మదినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్




మాట్లాడుతూ... ఇటీవల ఖమ్మం నగరంలో సంబంధించిన పెను వరదలలో సర్వస్వం కోల్పోయిన వరద బాధితులకు రోటరీ క్లబ్ వారు అందజేసిన సహాయ, సహకారముల ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మమత ఎడ్యుకేషన్ సొసైటి సెక్రటరీ పువ్వాడ జయశ్రీ, రోటరీ క్లబ్ మాజీ గవర్నర్ మల్లాది వాసుదేవ్, డిప్యూటీ గవర్నర్ దొడ్డపనేని సాంబశివరావు, ఖమ్మం అధ్యక్షులు నల్లమోతు రవీంద్రనాథ్, కార్యదర్శి హరి శ్రీనివాస్, అసిస్టెంట్ గవర్నర్ పలివెల భూషణ్ రావు, కో–ఆర్డినేటర్ పసుమర్తి రంగారావు, కార్యవర్గ సభ్యులు వల్లభనేని రామారావు, కాళ్ల పాపారావు, మేకల బిక్షమయ్య, రామకృష్ణ, ఐతం రవీంద్ర, పాలడుగు నాగేశ్వరరావు, బొడ్డు సుధాకర్, శచదేవి, కోటేశ్వరారావు, తదితరులు పాల్గొన్నారు.

# పామ్ ఆయిల్ దిగుమతులపై సుంఖం పెంపు

హైదరాబాద్, సెప్టెంబర్ 15 : ఆయిల్ పామ్ రైతులకు శుభవార్త. రైతులు పండించిన ఆయిల పామ్ గెలలకు ఇకపై అధిక ధర రానుంది. దీంతో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతుల కష్టాలు దూరం కానున్నాయి. పామ్ ఆయిల్ దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంఖాన్ని పెంచడంతో ఆయిల్ పామ్ సాగు రైతులకు మంచిరోజులు రానున్నాయి. ఇప్పటి వరకు విదేశాల నుంచి దేశంలోకి దిగుమతి అయ్యే పామ్ అయిల్‌పై దిగుమంతి సుంఖం 5.5శాతంగా నే ఉంది.ఇకపై అది 27.5శాతానికి పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో దేశీయంగా సాగవుతున్న ఆయిల్ పామ్ గెలల ధరలు పెరిగే అవకాశం ఉంది. దిగుమతి సుంఖం 5.5శాతంగా ఉండడంతో ఇప్పటి వరకు విదేశాల నుంచి పామ్ ఆయిల్ పెద్ద ఎత్తున దిగుమతి అయింది. దీంతో తెలంగాణలో పండించిన పామ్ ఆయిల్ గెలలు టన్ను ధర రూ.12,000 నుంచి రూ.13వేల మధ్యనే పలుకుతోంది.అయితే కేంద్ర ప్రభుత్వం తాజాగా దిగుబతి 27.56శాతానికి పెంచుతూ తీసుకున్న నిర్ణయంతో టన్ను అయిల్ పామ్ గెలల ధర టన్నుకు ఇకపై రూ.15వేల నుంచి రూ.17వేల దాకా పెరిగే అవకాశం ఉంది. అదేవిధంగా పామాయిల్ ధర కనీసం టన్నులకు రూ.1లక్ష వరకు ఉండనుంది. గతంలో ముడిపామ్ ఆయిల్ దిగుమతిపై సుంకం ఎత్తివేయడంతో రాష్ట్రంలో సాగవుతున్న ఆయిల్ పామ్ గెలల ధర తగ్గి రైతులు నిరాశకు లోనవుతున్నారు.

అదే సమయంలో కొత్తగా ఆయిల్ పామ్ వైపు సాగు వేయాలనుకున్న రైతులపై ప్రతికూల ప్రభావం పడుతోంది. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమమైన నేషనల్ మిషన్ ఆన్ఎడిబుల్ ఆయిల్స్– ఆయిల్ పామ్ ద్వారా రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు పథకం అమలవుతోంది.

రాష్ట్రంలోని 31 జిల్లాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరణ వేగంగా జరుగుతుండగా? 14 కంపెనీలకు అనుమతులు వచ్చాయి. ఇందుకోసం ఆయిల్ పామ్ కంపెనీలు రాష్ట్రవ్యాప్తంగా44 నర్సరీలు ఏర్పాటు–చేశాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సుమారు 2.00 లక్షల ఎకరాలను ఆయిల్ పామ్ సాగు అవుతోంది.

ఇప్పటికే సాగులో ఉన్న 44,400 ఎకరాల పామ్ ఆయిల్ తోటల నుండి 2.80 లక్షల టన్నుల ఆయిల్ పామ్ గెలల దిగుబడి వస్తోంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పామ్ ఆయిల్ దిగుమతులపై సుంకం పెంచడంతో రాష్ట్రంలోని దాదాపు 10వేల మంది ఆయిల్ పామ్ రైతులకు అధనంగా లబ్ధి చేకూరనుంది. పామ్ ఆయిల్ దిగుమతిపై భారత ప్రభుత్వం ఏటా 80 వేల కోట్ల రూపాయల విదేశీమారక ద్రవ్యాన్ని ఖర్చు చేస్తోంది.

పామ్ ఆయిల్ దిగుమతులపై సుంఖాన్ని పెంచాలని తద్వారా రైతులకు అధిక ధరలను అందించొచ్చని ఇటీ-వల లేఖ ద్వారా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రతీ ఇంటికి పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వరద సాయం



ఖమ్మం, సెప్టెంబర్ 15 : (నేటినిజం ప్రతినిధి): తిరుమలాయపాలెం మండలంలో వరద ముంపునకు గురైన ప్రతి ఇంటికీ వరదసాయం బాధిత కుటుంబాలకు తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం మండల పరిధిలోని కాకరవాయి, జూపేడ, బంధంపల్లి, తిప్పారెడ్డి గూడెం, రాకాసి తండా గ్రామంలో 5000రూపాయల ఆర్థిక సాయంతో పాటు నిత్యావసరాల కిట్ల పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చావా శివరామకృష్ణ, రామసహాయం నరేష్ రెడ్డి వరద ముంపునకు నష్టపోయిన ప్రతీ కుటుంబాన్ని ప్రభుత్వ సాయంతో పాటు మంత్రి పొంగులేటి సాయం కూడా బాధిత కుటుంబాలకు ఆదుకుంటుందని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు మద్దులపల్లి రైతు మార్కెట్ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, ఉన్నం రాజశేఖర్, తాటికొండ కిరణ్, మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీను, మాజీ ఎంపీపీలు బోడ మంగీలాల్, కొప్పుల అశోక్, పోట్ల కిరణ్, సిరిగిరి ఉపేందర్, జడల నగేష్, వెన్నాం సుధాకర్ రెడ్డి, మిరియాల విక్రమ్ రెడ్డి, యువజన నాయకులు దూదిమెట్ల వెంకట్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రిలో కిటకిట.. స్వామి దర్శనంతో భక్త జనం పరవశం



యాదాద్రియాదాద్రి, సెప్టెంబర్ 15 : శ్రీ లక్ష్మి నారసింహ స్వామి ఆలయంలో భక్తులు కిక్కిరిసి పోయారు. ఆదివారం సెలవు రోజు కావడం తో అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. సుమారు రెండు గంటలకు కు పైగా భారీ క్యూ లైన్ల లో భక్తులకు స్వామి వారి దర్శనం కలిగింది.. స్వామి వారి దర్శనంతో భక్తులు తన్మయం పొందారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కాల్వ పునరుద్ధరణ పనుల్లో వేగం పెంచాలి

**– 24 గంటల పాటు పనులు జరగాలి**

**– తెలంగాణ రెవెన్యూ,హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**– కూసుమంచి మండలం హట్యాతండా వద్ద పాలేరు ఎడమ కాల్వ గండి పూడిక పనుల పురోగతిని పరిశీలించిన మంత్రి**

ఖమ్మం, సెప్టెంబర్ 15 : (నేటినిజం ప్రతినిధి): పాలేరు ఎడమ కాల్వ గండి పూడిక పునరుద్ధరణ పనులలో వేగం పెంచాలని రాష్ట్ర



రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం మంత్రి పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం హట్యాతండా వద్ద పాలేరు ఎడమ కాల్వ గండి ప్రదేశంలో జరుగుతున్న పునరుద్ధరణ పనుల తీరును పరిశీలించారు. పాలేరు ఎడమ కాల్వ గండి పూడిక వివరాలు, తాత్కాలికంగా చేపడుతున్న పనులు, శాశ్వత పునరుద్ధరణ పనులు, మొదలగు పనుల వాటిపై అధికారులతో మాట్లాడి, ప్రస్తుతం రైతులకు సాగునీరు అందించడానికి చేపట్టిన పనులలో వేగం పెంచాలని ఇంజనీరింగ్ అధికారులకు మంత్రి సూచించారు. గండి పూడిక పనులు 24 గంటల పాటు జరగాలని, అవసరమైన మేర అదనపు యంత్రాలు, షిఫ్టులవారీగా కార్మికులు పనిచేసేందుకు ఏర్పాట్లు చేయాలని, కాల్వ తవ్వకం, లైనింగ్ పనులు సమాంతరంగా జరగాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మంత్రి పర్యటన సందర్భంగా ఇరిగేషన్ సిఇ విద్యాసాగర్, ఎస్ఇ నర్సింగ రావు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# విశాఖ సముద్రంలో ప్రమాదవశాత్తు బోటు దగ్ధం

**–సురక్షితంగా బయట పడ్డ ఐదుగురు మత్స్యకారులు**

విశాఖపట్టణం సెప్టెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: విశాఖ సముద్రంలో ప్రమాదవశాత్తు బోటు దగ్ధమయ్యింది. ఈ ప్రమాదం నుంచి ఐదుగురు మత్స్యకారులు సురక్షితంగా బయట పడ్డారు. ఆదివారం 5గురు మత్స్యకారులు ఫిషింగ్ బోటు లో చేపల వేటకు వెళ్లారు. ప్రమాదవశాత్తు బోటు ఇంజిన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో మత్స్యకారులు ఆందోళనకు గురయ్యారు. ప్రమాదం నుంచి తప్పించుకునేందుకు సముద్రంలో దూకారు. సమీపంలో ఉన్న మరో బోటులో ఎక్కి ప్రాణాలను కాపాడుకున్నారు. బోటు దగ్ధం కావడంతో రూ. 40 లక్షల నష్టం జరిగిందని మత్స్యకారులు తెలిపారు. కాగా మత్స్యకారుల పరిస్థితి గురించి మంత్రి అచ్చెన్నాయుడు ఆరా తీశారు. బాధిత మత్స్యకారులు సురక్షితంగా ఉన్నారని అధికారులు మంత్రికి వివరించారు.

# వెంటనే ట్యాంక్‌బండ్‌పై గణేష్ నిమజ్జన ఏర్పాట్లు చేయాలి

**–లేకుంటే ఎక్కడికక్కడ మండపాల్లోనే వినాయకులను ఉంచుతాం**

**–ప్రభుత్వానికి వార్నింగ్ ఇచ్చారు గణేశ్ ఉత్సవ సమితి**

**–ట్యాంక్‌బండ్‌పై బారికేడ్లను తొలగించిన గణేష్ ఉత్సవ సమితి**

హైదరాబాద్ సెప్టెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: నగరంలోని ట్యాంక్‌బండ్‌పై బారికేడ్లను గణేష్ ఉత్సవ సమితి తొలగించింది. రాష్ట్ర హైకోర్టు మేరకు ట్యాంక్‌బండ్‌పై గణేష్ నిమజ్జనాలకు అనుమతి లేదని జిహెచ్ఎంసి అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. ట్యాంక్ బండ్ వద్ద వినాయకుడి విగ్రహాలను నిమజ్జనం చేయొద్దంటూ ఫ్లెక్సీలు, భారీ కేడ్లను ఏర్పాటు చేశారు పోలీసులు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నేతలు ట్యాంక్‌బండ్‌పై ఉన్న ఫ్లెక్సీలు, భారీ కేడ్లను తొలగించి.. గణేష్ నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొత్త రూల్స్ తీసుకొచ్చి భక్తులను ఇబ్బందులు పెట్టొదన్నారు. 2022–23లోనూ ఇలాగే రూల్స్ పెట్టి.. చివరకు అనుమతించాన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఇసారి కూడా ట్యాంక్‌బండ్‌పై నిమజ్జనం చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే ట్యాంక్‌బండ్‌పై గణేష్ నిమజ్జన ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ఈరోజు మధ్యాహ్నం వరకు ఏర్పాట్లు చేయకుంటే.. రేపు హైదరాబాద్ వ్యాప్తంగా ఆందోళన చేసి నగరాన్ని స్తంభింప చేస్తామని హెచ్చరించారు. ఎక్కడికక్కడ మండపాల్లోనే వినాయకులను ఉంచుతామని ప్రభుత్వానికి వార్నింగ్ ఇచ్చారు గణేశ్ ఉత్సవ సమితి నేతలు.

# ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధురాలు మహిళపై అత్యాచారం

**– అతణ్ని ఎన్‌కౌంటర్ చేయాలంటూ గ్రామస్తుల డిమాండ్**

**– పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి ధర్నా**

ములుగు సెప్టెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్): ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని ఓ గ్రామంలో వరస అత్యాచారాలు చేస్తూ హడలెత్తిస్తున్న కామాంధుడు శివకుమార్.. శనివారం రాత్రి మరో మహిళపై దారుణానికి ఒడిగట్టాడు. వృద్ధురాలని కూడా చూడకుండా ఇంట్లో ఒంటరిగా ఉన్న ఆమెపై కన్నేశాడు. ఎవరూ లేని సమయం చూసి ఇంట్లో చొరబడి అత్యాచారం చేశాడు. గదిలోనే బంధించి రాత్రి మె?త్తం అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఉదయం ఘటన గురించి తెలుసుకున్న గ్రామస్థులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. గ్రామస్థులంతా వెంకటాపూర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఫిర్యాదు చేశారు. నిందితుడు శివకుమార్‌ను కఠినంగా శిక్షించాలని స్టేషన్ ఎదుట బైఠాయించి డిమాండ్ చేశారు.

శివకుమార్ గతంలోనూ ఆరుగురు మహిళలపై అత్యాచారం చేశాడని గ్రామస్థులు ఆరోపించారు. ఇలాంటి కామాంధుణ్ని వదలకూడదని, వదిలితే మరిన్ని దారుణాలకు పాల్పడతాడంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అతణ్ని ఎన్‌కౌంటర్ చేయాలంటూ పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి డిమాండ్ చేస్తున్నారు. దేశంలో ఏ మూలన చూసినా ప్రతిరోజూ మహిళలు, చిన్నారులపై అత్యాచారాలు, హత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి. ఎన్ని కఠిన శిక్షలు వేస్తున్నా నేరస్థుల్లో మాత్రం భయం పుట్టడం లేదు. ఒక ప్రాంతంలో అత్యాచారం జరిగిందంటూ పెద్దఎత్తున నిరసనలు జరిగిన మరుసటి రోజే మరో అత్యాచారం గురించి వినాల్సిన దుస్థితి నెలకొంది. కామాంధులకు కఠిన శిక్షలు పడుతున్నా చివరికి ఎన్‌కౌంటర్లు జరిగిన ఘటనలు కళ్లెదుటే కనిపిస్తున్నా నిందితుల్లో మాత్రం మార్పు కనిపించడం లేదు.

# శ్రీ అమిత్ షా అధ్యక్షతన న్యూఢిల్లీలో రెండో రోజు కొనసాగిన జాతీయ భద్రత వ్యూహాల సదస్సు-2024

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15 : దేశీయాంగ వ్యవహారాలు–సహకార శాఖల మంత్రి శ్రీ అమిత్ షా అధ్యక్షతన న్యూఢిల్లీలో ఇవాళ రెండోరోజు జాతీయ భద్రత వ్యూహాల సదస్సు–2024 కొనసాగింది.

ఈ సందర్భంగా– ఉగ్రవాద నిరోధక కృషిని మరింత ముమ్మరం చేయడంపై సమగ్ర వ్యూహాన్ని కేంద్ర మంత్రి ప్రతిపాదించారు. ఇందులో భాగంగా అంతర్జాతీయ సంస్థలతో సహకారంసహా ఉగ్రవాద నిధుల నిరోధక సామర్థ్యం పెంపుపై ప్రధానంగా దృష్టి సారించాల్సి ఉందని సూచించారు. దేశవ్యాప్తంగా ఉగ్రవాద నిరోధక చట్రాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని శ్రీ అమిత్ షా స్పష్టం చేశారు. ఈ మేరకు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ), రాష్ట్ర ఉగ్రవాద నిరోధక దళాల (ఎటిఎస్) మధ్య సహకారం–సమన్వయం మరింత పెరగాలని చెప్పారు. మావోయిస్టుల నిరోధంలో విజయంపై హోంమంత్రి సంతృప్తి వ్యక్తం చేస్తూ– ఇటీవల ఆ సాయుధ బృందాల అధీనంలోని ప్రాంతాలను విముక్తం చేసిన రాష్ట్రాల్లో మరింత అప్రమత్తత అవసరమని హెచ్చరించారు.

భారత్‌ను 2047 నాటికి సుసంపన్న, శక్తియుత, ప్రగతిశీల దేశంగా రూపొందించాలన్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికత సాకారం దిశగా కృషి చేయాలని రాష్ట్రాల డీజీపీలను శ్రీ అమిత్ షా కోరారు. జమ్ముకశ్మీర్, ఈశాన్య భారత అలజడులు సహా వామపక్ష తీవ్రవాదం వంటి వారసత్వ జాతీయ భద్రత సమస్యల పరిష్కారంలో గణనీయంగా ముందంజ వేశామన్నారు. ప్రస్తుతం మాదక ద్రవ్యాలు, నిఘా–స్మగ్లింగ్ డ్రోన్లు, ఆన్‌లైన్ మోసాల నిరోధం సహా జాతీయ భద్రతకు ఎదురయ్యే సవాళ్లను గుర్తించి, ఆదిలోనే అంతం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.

దేశంలో మూడు కొత్త నేరవిచారణ చట్టాలు అమలులోకి వచ్చిన నేపథ్యంలో పౌర హక్కుల పరిరక్షణ, బాధితులకు సత్వర–సకాల న్యాయ ప్రదానంపై దృష్టి పెట్టాలని డీజీపీలకు హోమ్–సహకార శాఖల మంత్రి సూచించారు. ఆలోచన ధోరణిలో మార్పు, సాంకేతికతల అనుసరణ, నిరంతర సమన్వయంతో మాత్రమే కొత్త చట్టాల ప్రగతిశీల ప్రభావం ప్రస్ఫుటం కాగలదని స్పష్టీకరించారు. కొత్త చట్టాలను తూచా తప్పకుండా అమలు చేయడం కోసం యువ పోలీసు అధికారుల బృందాలను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు.

క్రిప్టో నుంచి హవాలా వరకూ మోసపూరిత ఆర్థిక లావాదేవీలన్నిటినీ అరికట్టే వ్యూహాత్మక పరిష్కారాన్వేషణపై యువ పోలీసు అధికారులు దృష్టి కేంద్రీకరించాలని శ్రీ అమిత్ షా ఉద్బోధించారు.

బహుకోణీయ విధానం, సమాచార విశ్లేషణ, కొత్త మెలకువలను అనుసరించడం వంటి మార్గాల ద్వారా అంతర్గత భద్రత చట్రాన్ని పటిష్టం చేయాలని డీజీపీలకు ఆయన పిలుపునిచ్చారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వ సంస్థలు నిర్వహిస్తున్న అత్యాధునిక ‘సమాచార భాండాగారాల’ (డేటాబేస్)ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

**– కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్**

ఖమ్మం, సెప్టెంబర్ 15 : (నేటినిజం ప్రతినిధి): పదినెలల అసమర్థుడి జీవనయాత్ర లా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనసాగు తుందన్న కేటీఆర్ అనుచిత వ్యాఖ్య లను తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...అధికారం కోల్పోయి బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావు, కౌశిక్ రెడ్డి ప్రజల్లో అలజడి సృష్టిస్తూ రాజకీయంగా లబ్ధిపొందాలని చూస్తే ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. ఎమ్మెల్యేగా గెలిచి ప్రతిపక్ష హోదాలో ఉండి ప్రజా సమస్యలపై మాట్లాడడా నికి మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రాకుండా ఫామ్ హౌస్ లో కుంభకర్ణుడి పాత్రపోషిస్తున్నాడని ఎద్దేవా చేశారు. ప్రజాసమస్యలపై అహర్నిశలు తాపత్రయపడుతున్న ప్రజానాయకుడు సీఎం రేవంత్ రెడ్డిపై మాట జారితే ప్రజలే తన్ని తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. కేటీఆర్, హరీష్ రావు, కౌశిక్ రెడ్డిలు సీఎం రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే ముందు ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ ఘాటుగా హెచ్చరించారు.

# వైసీపీ నేతల మీద అక్రమ కేసులు తాము పెట్టడం లేదు

**– గతంలో ఆ పార్టీ నేతలు చేసిన పాపాలే వెంటాడుతున్నాయి**

**– మంత్రి బాల వీరాంజనేయ స్వామి**

ప్రకాశం సెప్టెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: వైసీపీ నేతల మీద అక్రమ కేసులు తాము పెట్టడం లేదని మంత్రి బాల వీరాంజనేయ స్వామి స్పష్టం చేశారు. గతంలో ఆ పార్టీ నేతలు చేసిన పాపాలే వెంటాడుతున్నాయని అన్నారు. వైసీపీ నేతలు గతంలో చేసిన తప్పులపై కేసులు పెట్టి విచారిస్తున్నారని మంత్రి బాల వీరాంజనేయ స్వామి వివరించారు. గతంలో వరదలు వస్తే మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి వారం రోజుల తర్వాత బయటకు వచ్చేవారని అన్నారు. విజయవాడలో వరద వస్తే తాము దగ్గరుండి పనిచేశామని తెలిపారు. కాలువ కట్టల మీద మట్టిని కూడా వైసీపీ నాయకులు దోచుకెళ్లారని అన్నారు. విజయవాడ వరద పాపం జగన్‌దేనని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు జేసీబీ మీద 20 కిలోమీటర్లు తిరిగి ముంపు ప్రాంతాల్లో పరిస్థితిని చక్కదిద్దారని చెప్పారు. నాలుగు అడుగుల వరద నీటిలో కూడా చంద్రబాబు తిరిగారని అన్నారు. వరద బాధితులకు జగన్ ఇస్తామని చెప్పిన కోటి రూపాయలు ఎవరికి ఇచ్చారో చెప్పాలని మంత్రి బాల వీరాంజనేయ స్వామి ప్రశ్నించారు. బుడమేరుకు గండి పడిందని నిన్న ప్రచారం చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని అన్నారు. మెడికల్ కాలేజీలు రద్దు చేయడం లేదని తెలిపారు. మెడికల్ కాలేజీల్లో విద్యార్థులకు సౌకర్యాలు కల్పిస్తున్నామని మంత్రి బాల వీరాంజనేయ స్వామి వెల్లడించారు.

# శ్రీ రామకృష్ణ సేవా మందిర్లో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు



హనుమకొండ సెప్టెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );హనుమకొండ కేఎల్ఎన్ రెడ్డి కాలనీలోని శ్రీ రామకృష్ణ సేవా మందిర్ యందు శ్రీ వరసిద్ధి వినాయక హోమాన్ని పౌరోహితులు హరి లక్ష్మీనర్సింహ శర్మ ఉ అడ్డూరి దినేశ్ శర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆదివారం హోమంలో సేవాసమితి అధ్యక్షులు శ్రీ కటంగూరి సరోజన–సత్యనారాయణ రెడ్డి, గోగుల విజయ–వీరా రెడ్డి, చింతపట్ల పద్మావతి–దేవేందర్ రావు, మూల శైలజ–తిరుపతి రెడ్డి, ఎర్రం వాణి–జనార్ధన్, కస్తూరి వనజ–శ్రీకాంత్, గట్టు మాధవి–సతీష్ దంపతులు మరియు కెఎల్ఎన్ రెడ్డి కాలనీ వాస్తవ్యులు తోకల పాపి రెడ్డి, మంద సమ్మయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సేవా సమితి సభ్యులు, కెవిరావు, కే.సూర్య, మూల రాధిక, సరోజనమ్మ, లక్ష్మమ్మ, అనిత, పార్వతి, లక్ష్మి రావు, వీణ పాల్గొన్నారు. సోమవారం సాయంత్రం వినాయక నిమజ్జన శోభాయాత్ర 4 గంటలకు సేవాసమితి నుండి ప్రారంభమగునని భక్తులు విశేషంగా ఈ శోభాయాత్ర లో పాల్గొనగలరని ఉత్సవ నిర్వాహకులు తెలియజేశారు

# కూటమి ప్రభుత్వంపై వైఎస్ షర్మిల ఫైర్..

**–గుజరాత్ పీపీపీ విధానంపై ఎందుకు అధ్యాయనం చేయాలి**

**–ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు వెంటనే నోరు విప్పాలి**

**–ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల**

విజయవాడ సెప్టెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మరోసారి ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో కొత్త వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేసి వైద్య విద్యను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టాలని చూస్తున్నారా అని ఆమె ప్రశ్నించారు. ఇప్పటికే అందని ద్రాక్షలా వైద్య విద్య మారిందని, పేద విద్యార్థులకు మరింత దూరం చేసే ప్రణాళికలు ఏమైనా ఉన్నాయా? అని ఆమె అడిగారు." గుజరాత్ పీపీపీ విధానంపై ఎందుకు అధ్యాయనం చేయాలని అనుకున్నారు?. జరుగుతున్న ప్రచారంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు వెంటనే నోరు విప్పాలి. ప్రైవేటీకరణపై సమాధానం చెప్పాలి. కూటమి సర్కార్‌లో భాగస్వామ్య పక్షంగా ఉండి ఈ ఏడాది పులివెందుల, ఆదోని, మార్కాపురం, మదనపల్లి, పాడేరులలో 5 కొత్త కాలేజీలలో వసతులను కల్పించలేమని, నిర్వహించడం సాధ్యపడదని, అదనపు సీట్లు కూడా అవసరం లేదని మెడికల్ బోర్డుకి లేఖ రాయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది" అని షర్మిల అన్నారు. ప్రభుత్వ రంగంలో అదనపు సీట్లు వస్తుంటే ఏ రాష్ట్రమైనా వద్దనుకుకుంటుందా?, ఇది కూటమి సర్కారుకు సిగ్గుచేటు అని షర్మిల విమర్శించారు. "కొత్తగా 750 సీట్లు సమకూరకపోవడం మీ నిర్లక్ష్యం ఫలితమే. లక్షలు పోసి లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకున్న పిల్లల భవిష్యత్‌ను అగమ్య గోచరంగా మార్చారు. విద్యార్థుల ఆశలను నీరు గార్చారు. మెడికల్ సీట్ల కోసం పక్క రాష్ట్రాల బాట పట్టేలా చేస్తున్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ విధానం పెట్టి వైసీపీ సర్కార్ మెడికల్ సీట్లను అమ్ముకుంటే ఆ విధానాన్ని రద్దు చేస్తామని మాట ఇచ్చిన కూటమి సర్కార్.. ఇప్పుడు అదే విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నట్లు అనుమానాలు కలుగుతున్నాయి. కొత్త మెడికల్ కాలేజీల్లో వసతులను కల్పించి ఈ ఏడాది నుంచే వాటిని ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది" అని షర్మిల విమర్శించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఆమె స్పందించారు.




# పౌరులందరికీ సరసమైన ధరల్లో, అందుబాటులో అత్యాధునిక చికిత్సలను అందించే దిశగా కీలక విజయం: శ్రీ జేపీ నడ్డా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15 :భారత క్లినికల్ పరిశోధనలకు సంబంధించి విస్తారిత వ్యవస్థను బలోపేతం చేసే దిశగా భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) మానవుల్లో మొదటి విడత క్లినికల్ ప్రయోగాల కోసం వివిధ సంస్థలతో అంగీకార ఒప్పందం(ఎంఓఏ) చేసుకుంది. నాలుగు ఆశాజనక అణువుల (ప్రామిసింగ్ మాలిక్యూల్స్) కోసం మానవుల్లో మొదటి సారి చేసే క్లినికల్ ప్రయోగాల కోసం ఈ ఒప్పందాలు జరిగాయి. మల్టిపుల్ మైలోమా వ్యాధికి సంబంధించిన ఒక పరమాణువు పరిశోధన కోసం ఆరిజీన్ ఆంకాలజీ కంపెనీతోనూ, జైకా టీకా అభివృద్ధి కోసం ఇండియన్ ఇమ్యునోలాజికల్స్ సంస్థతోనూ, సీజనల్ ఇన్‌ఫ్లూయంజా వైరస్ వ్యాక్సిన్ ప్రయోగాల కోసం మైన్వాక్స్ సంస్థతోనూ, దీర్ఘకాలిక లింఫోసైట్ లుకేమియాకు సంబంధించిన సీఏఆర్–టీ సెల్ చికిత్స అధ్యయనం కోసం ఇమ్యునోయాక్ట్ కంపెనీతో– పరస్పర సహకరించుకునేందుకు ఈ ఒప్పందాలు చేసుకున్నాయి. కొత్త రకం ఔషధ చికిత్సల అభివృద్ధిలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలబెట్టే దిశగా ఈ ఒప్పందం ఒక కీలకమైన అడుగుగా చెప్పుకోవచ్చు.

ప్రముఖ పరిశ్రమ, పరిశోధనా సంస్థలతో ఐసీఎంఆర్ చేసుకున్న ఈ వ్యూహాత్మక ఒప్పందాన్ని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ జేపీ నడ్డా ప్రశంసించారు. పౌరులందరికీ సరసమైన ధరల్లో, అత్యాధునిక చికిత్సలను అన్వేషించడంలో ఇది ఒక కీలక విజయమని ఆయన అన్నారు. వైద్యారోగ్య రంగ ఆవిష్కరణల్లో ప్రపంచ నాయకత్వ స్థాయికి భారత్ ఎదగడానికి ఇది దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.

సరికొత్త మార్పులను తేగలిగిన ఈ ప్రాజెక్టు గొప్పతనం గురించి ఆరోగ్య పరిశోధన విభాగం కార్యదర్శి, ఐసీఎంఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బహ్ల్ ప్రస్తావించారు. "భారతదేశంలో క్లినికల్ పరిశోధనను ముందుకు తీసుకెళ్లే విషయంలో మా నిబద్ధతను ఈ వ్యూహాత్మక ప్రభుత్వ–ప్రైవేట్ భాగస్వామ్యం ప్రతిబింబిస్తుంది. దేశీయంగా అణువుల అభివృద్ధి, అత్యాధునిక చికిత్సలను ప్రోత్సహించడంలో మొదటి విడత క్లినికల్ ప్రయోగాల మౌలిక సదుపాయలను ఏర్పాటుచేయటం చాలా కీలకం. సరసమైన ధరల్లో ఆరోగ్య సంరక్షణ పరిష్కారాల అభివృద్ధిలో భారత్ ముందంజలో ఉందని నిర్ధారించుకుంటూ ఈ వ్యవస్థను మరింత విస్తరించాలనేది మా లక్ష్యం" అని అన్నారు.

మొదటి విడత క్లినికల్ ప్రయోగాల కోసం వ్యవస్థాగత అనుబంధాలను ఏర్పాటు చేసుకోవటం, ఇంటెంట్ నెట్‌వర్క్, మెడ్‌టెక్ మిత్ర వంటి ఐసీఎంఆర్ కార్యక్రమాల విస్తృత ప్రభావాన్ని డాక్టర్ బహ్ల్ ప్రధానంగా ప్రస్తావించారు. ఇవి వికసిత్ భారత్ అనే ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా ఉన్నాయన్నారు. భారత్ బయోటెక్ సహకారంతో కొవాగ్జిన్ అభివృద్ధిలో ఐసీఎంఆర్ కీలక పాత్ర పోషించడాన్ని చూస్తే, అందరికీ సరసమైన ధరల్లో, అందుబాటులో ఉండే ఆరోగ్య సంరక్షణ పట్ల సంస్థ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు.

మొదటి విడత క్లినికల్ ప్రయోగాల కోసం ఐసీఎంఆర్ వ్యవస్థాగత అనుబంధాల కోసం భారత్‌లో వ్యూహాత్మకమైన నాలుగు సంస్థలు ఉన్నాయి. అవి: ముంబయిలోని కేఈఎంహెచ్, జీఎస్ఎంసీ, నవీ ముంబయిలోని ఏసీటీఆర్ఈసీ, కట్టంకుళత్తూర్‌లోని ఎస్ఆర్ఎం ఎంసీహెచ్, చంఢీగడ్‌లోని పీజీఐఎంఈఆర్. ఇవి ఢిల్లీలోని ఐసీఎంఆర్ ప్రధాన కార్యాలయంలో ఉన్న కేంద్ర సహకార విభాగం సమన్వయంలో పని చేస్తాయి. ప్రారంభ దశ క్లినికల్ ప్రయోగాలు నిర్వహించే సామర్థ్యాన్ని భారత్‌కు అందించేందుకు, మెరుగుపరిచేందుకు ఈ వ్యవస్థ ఉపయోగపడుతుంది. ప్రతి ప్రయోగ కేంద్ర వద్ద కార్యకలాపాలు సజావుగా, సమర్థవంతంగా జరిగేలా అవసరమైన మౌలిక సదుపాయాలు, ప్రత్యేక మానవ వనరులు ఉంటాయి.

కీలక పారిశ్రామిక సంస్థలతో ఐసీఎంఆర్‌కు ఉన్న సహకారాన్ని ఈ ఒప్పందం మరింత బలోపేతం చేస్తుంది. ఇది దేశంలో క్లినికల్ ప్రయోగాల వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు, ప్రారంభ దశ ప్రయోగాల నుంచి మార్కెటింగ్ వరకు కొత్త మందులను అభివృద్ధి చేసే సామర్థ్యాన్ని పెంపొందించడానికి, తద్వారా అంతర్జాతీయ వనరులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు.. అంతిమంగా అందరికీ సరసమైన, అధిక–నాణ్యతగల ఆరోగ్య సంరక్షణ మిషన్‌ను నడిపించడానికి సంస్థకు ఉన్న అంకితభావాన్ని తెలియజేస్తోంది.

# పలు గణేష్ మండపాలను సందర్శించిన ఆత్మకూరు నాగేష్



సంగారెడ్డి సెప్టెంబర్ 15(నేటి నిజం ప్రతినిది) సంగారెడ్డి జిల్లా సదాశివపేట్ పట్టణంలో పలు గణేష్ మండపాలను సందర్శించి యువకులతో గణేష్ నవరాత్రి సంబరాల్లో పాల్గొన్న బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు ఆత్మకూరు నాగేష్.

ఈ సందర్భంగా నాగేష్ మాట్లాడుతూ సదాశివపేట పట్టణం లో గణేష్ ఉత్సవాలు ఎన్నో దశబ్దలుగా ఘనంగా జరుపుకుంటున్నారు అని, అదే ఆనవాయితీగా ఈ సంవత్సరంలో లో కూడా ఘనంగా జెర్పుకుంటున్న సదాశివపేట ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసినారు, తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత అత్యంత ప్రతిష్టాత్మకంగా సదాశివపేట పట్టణంలో నిర్వహించడం ఎంతో గర్వకారణం అని అన్నారు నాగేష్.

వినాయకుడి ఉత్సవాలు కుల మతాలకు అతీతంగా జెర్పుకొని ఆ అది దేవుని ఆశీస్సులు అందరికీ ఉండాలి అని ఆకాంక్షించారు.

# పోలీసు కస్టడికి మాజీ ఎంపీ నందిగం సురేష్

గుంటూరు జిల్లా సెప్టెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: వైసీపీ నేత మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను న్యాయస్థానం పోలీసు కస్టడికి అనుమతి ఇచ్చింది. దీంతో ఆదివారం మధ్యాహ్నం నుంచి 17వ తేదీ (మంగళవారం) మధ్యాహ్నం వరకు మంగళగిరి పోలీసులు రూరల్ స్టేషన్‌లో విచారించనున్నారు. తెలుగుదేశం ప్రధానకార్యాలయంపై దాడి కేసులో పోలీసులు విచారించనున్నారు. రెండు రోజులు విచారణ విచారణ జరగనుంది. ప్రస్తుతం నందిగం సురేష్ గుంటూరు జిల్లా జైలులో ఉన్న విషయం తెలిసిందే. జిల్లా జైలు నుంచి పోలీసులు మంగళగిరి సీఎస్‌కు తరలించనున్నారు.మరోవైపు నందిగం సురేష్‌కు వైద్యులు బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు చేశారు. బీపీ, షుగర్ స్థాయిలు సాధారణంగానే ఉన్నాయని తేల్చారు. కాగా భుజం నొప్పిగా ఉందని వైద్యులకు నందిగం సురేష్ తెలిపారు. కస్టడీ ముగిసిన తర్వాత పూర్తి స్థాయిలో వైద్య పరీక్షలు చేస్తామని వైద్యులు తెలిపారు.కాగా టీడీపీ కేంద్ర కార్యాలయంపై జరిగిన దాడి కేసులో నందిగం సురేష్‌ను రెండు రోజుల పాటు పోలీసుల విచారణకు న్యాయస్థానం కస్టడీకి ఇచ్చింది. విచారణకు సహకరించాలని తెలిపింది. ఈ దాడి వెనుక ఎవరున్నారనే దానిపై పోలీసులు విచారణలో తేల్చనున్నారు. ఈ విచారణ సందర్భంగా ఎలాంటి లాఠీ చార్జీ చేయడం, దూషించడం, భయపెట్టడం వంటివి చేయవద్దని కోర్టు ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. అయితే ఈ విచారణకు తమ న్యాయవాదులను కూడా అనుమతించాలని నందిగం సురేష్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. దీనికి సంబంధించి ప్రత్యేక పిటిషన్ దాఖలు చేస్తే.. పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని కోర్టు పేర్కొంది. మరోవైపు నందిగం సురేష్ ప్రకాశం బ్యారేజీ గేట్లను బోట్లు ఢీ కొట్టిన ఘటనలో ఆరోపణలను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. మరోవైపు టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసుకు సంబంధించి వైసీపీ నేతలు, ఎమ్మెల్సీలు శనివారం పోలీసు విచారణకు హాజరయ్యారు. సీఎం చంద్రబాబు నివాసం, టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసుల్లో వైసీపీ ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, తలశిల రఘురాం, మాజీ మంత్రి జోగి రమేశ్, వైసీపీ నేత దేవినేని అవినాశ్, న్యాయవాది ఒగ్గు గవాస్కర్ తమ పాస్‌పోర్టులను 48 గంటల్లో దర్యాప్తు అధికారులకు అప్పగించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. పోలీసుల విచారణకు సహకరించాలని, దర్యాప్తు అధికారులు ఎప్పుడు పిలిచినా హాజరు కావాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం విచారణకు హాజరు కావాలని మంగళగిరి రూరల్ పోలీసులు వైసీపీ నేతలకు నోటీసులు జారీ చేశారు.

# విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని నష్టాల్లోకి నెట్టి తెగ నమ్మేందుకు కుట్రలు

**-ఇప్పటికే రెండు ప్లాంట్లను మూసివేసారు**
**-మూడో ప్లాంట్ కూడా ఆపేందుకు చూస్తున్నారు**
**-విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపేందుకు కేంద్రంపై ఒత్తిడి పెంచాలి**
**-సీఎం చంద్రబాబుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ లేఖ**

విజయవాడ సెప్టెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ లేఖ రాశారు. ఆంధ్రుల హక్కుగా భాసిల్లుతున్న విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపేందుకు కేంద్రంపై ఒత్తిడి పెంచాలని కోరారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ఉద్దేశపూర్వకంగా నష్టాల్లోకి నెట్టి తెగ నమ్మేందుకు కుట్రలు పన్నుతున్నారని, ఇప్పటికే రెండు ప్లాంట్లను మూసివేసి మూడో ప్లాంట్ కూడా ఆపేందుకు చూస్తున్నారన్నారు. లక్షల కోట్ల విలువైన విశాఖ ఉక్కు ఆస్తులను కారు చౌకగా కట్టబెట్టేందుకు కేంద్రం పావులు కదుపుతోందని, విశాఖ ఉక్కుకు ఐరన్ ఓర్ గనులు కేటాయించాలని కేంద్రాన్ని కోరాలంటూ సీఎం చంద్రబాబుకు రామకృష్ణ లేఖ రాశారు.కాగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ యత్నాలను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల పక్ష ట్రేడ్ యూనియనలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో విశాఖలోని నేతాజీ సర్కిల్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వీ. శ్రీనివాసులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు, సీపీఐ (ఎంఎల్) విశ్వనాథ్, ఎంఆర్పీఎస్ జాతీయ నాయకులు రామాంజనేయులు, రైతు సంఘాల జిల్లా ప్రధాన కార్య దర్శులు వంగిమళ్ల రంగారెడ్డి, బసిరెడ్డిలు మాట్లాడుతూ రూ.9 వేల కోట్ల పెట్టుబడికి 58 వేల కోట్ల డివిడెండ్ చెల్లించిన విశాఖ ఉక్కు పరిశ్రమను దొడ్డిదారిన ప్రైవేటీకరణ చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని విమర్శించారు. ఇందులో భాగంగానే బ్లాస్ట్ ఫర్నేస్ రెండింటిని ఉద్దేశపూర్వకంగా మూసివేశారని, 75 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం నుంచి 30 లక్షల టన్నులకు స్టీల్ ఉత్పత్తి పడిపోనుందని తెలిపారు.దీంతో అనివార్యంగా నష్టాల్లోకి విశాఖ ఉక్కును నెట్టాలని బీజేపీ మోదీ ప్రభుత్వం భావిస్తోందని, రాష్ట్ర పార్లమెంట్ సభ్యులు బలంపై ఆధారపడి నడుస్తున్న కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఉపసంహరణ ప్రకటన చేయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవనకల్యాణ్‌ను డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కుకు గనులు కేటాయించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. విశాఖ ఉక్కును వదులుకోవడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరని, అవసరమైతే మరో అంతిమ పోరాటానికి సిద్ధపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిగాళ్ల శ్రీనివాసులు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఏవీ రమణ, సుబ్రమణ్యంరాజు, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి సుమిత్రమ్మ, మున్సిపల్ వర్కర్స్ యూనియన జిల్లా అధ్యక్షుడు నేలపాటి శ్రీనివాసులు, నరసింహులు, వేణుగోపాల్‌రెడ్డి, మురళి, వెంకట్రమణ, ఆకార్స్ యూనియన నాయకులు చంద్ర, సీపీఐ (ఎంఎల్) నాయకులు పూసపాటి రమణ తదితరులు పాల్గొన్నారు.అలాగే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ కాకుండా ఆపే విధంగా ప్రధాని మోడీతో సిఎం చంద్రబాబునాయుడు మాట్లాడాలని, ఒరిస్సాలోని రాయదుర్గం నుంచి ఐరన్‌ఓర్ విశాఖ స్టీల్‌కు వచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఒప్పించాలని రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనరు వడ్డే శోభనాద్రీశ్వరరావు కోరారు. స్టీల్‌ప్లాంట్ ప్రస్తుతం గడ్డు పరిస్థితుల్లో ఉందని, ఇప్పటికే రెండు ప్లాంట్లు మూసివేయగా.. తాజాగా మూడో ప్లాంట్‌లో కూడా ఉత్పత్తి ఆగిపోయే ప్రమాదకర పరిస్థితి వచ్చిందని అన్నారు. రుణ భారం చూపి ప్లాంటును అమ్మేందుకు కేంద్రం చూస్తోందని విమర్శించారు. టాటా స్టీల్ కన్నా ఎక్కువ విలువ కలదని, కేంద్ర రాష్ట్రాల ఖజానాకు రూ.58 వేలకోట్లు గతంలో చెల్లించిందని ఆయన అన్నారు.

# ప్రకాశం బ్యారేజీ వద్ద క్లిష్టంగా మారిన పడవల తొలగింపు ప్రక్రియ

విజయవాడ, సెప్టెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: వరదల కారణంగా కొట్టుకొచ్చి ప్రకాశం బ్యారేజీ గేట్లకు అడ్డం పడిన పడవల తొలగింపు ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. అయితే, ఈ పడవలను తొలగించడం క్లిష్టంగా మారింది. ఇప్పటి వరకు దశలవారీగా ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం లేకుండా పోయింది. దీంతో.. కొత్త ప్లాన్ వేసి ఆ పడవలను తొలగించాలని అబ్బులు టీమ్ ప్రయత్నిస్తోంది. ఇవాళ వాటర్ లోడింగ్ ప్లాన్ అమలు చేయాలని నిర్ణయించారు. వాటర్ లోడింగ్ ప్లాన్ అమలు చేసి బయటకు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నారు. ఇందుకోసం గొల్లపూడి నుంచి ఆరు కార్గో పడవలను రప్పించి.. వాటిలో రెండింటిని పూర్తిగా నీటిలో నింపి పడవలకు లాక్ చేయనున్నారు.నదిలో చిక్కుకున్న పడవ నీటిలో మునిగిపోవడంతో రెస్క్యూకి ఆటంకం కలిగింది. లాగే కొద్దీ రోప్, క్రేన్‌పై బరువు పెరుగుతోంది. గేట్లకు అడ్డం పడిన పడవను ప్రకాశం బ్యారేజీ వద్ద నుంచి పది అడుగులు ముందకు తీసుకువచ్చారు. అయితే, నీట మునిగిన పడవను కూడా బయటకు తీసేందుకు రెస్క్యూటీమ్ ప్రయత్నాలు చేస్తోంది. అండర్ వాటర్ ఆపరేషన్ ఇంకా పూర్తి కాలేదు. నీటిలో ఒత్తిడి ఎక్కువగా ఉండటంతో బోటును పూర్తిగా కట్ చేయలేకపోతోంది డైవింగ్ టీమ్. ప్రవాహ ఉధృతి కూడా డైవర్లకు ఇబ్బందిగా మారింది. కట్ చేసిన రంధ్రాల నుంచి పడవలోకి నీరు చేరుతోంది. దీంతో కటింగ్ ప్రక్రియను నిలిపివేసి.. భారీ రోప్ సహాయంతో ఒడ్డుకు లాగే ప్రయత్నం చేస్తున్నారు. అయితే, ఇక్కడా చిక్కే ఎదురవుతోంది. పొజిషన్ నుంచి పడవ అస్సలు కదలడం లేదు. దీంతో నయా ప్లాన్‌కు శ్రీకారం చుట్టారు అబ్బులు టీమ్.ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా అటు కృష్ణా నది.. ఇటు బుడమేరు.. మరోవైపు మున్నేరు ఉప్పొంగి ప్రవహించాయి. దీంతో విజయవాడ పరిసర ప్రాంతాలు నీట మునిగాయి. ఇక నీటి ప్రవాహ ధాటికి ఒడ్డున నిలిపిన భారీ పడవలు సైతం కొట్టుకొచ్చాయి. ఓ మూడు భారీ సైజు పడవలు కొట్టుకొచ్చి ప్రకాశం బ్యారేజీ గేట్లకు అడ్డం పడ్డాయి. దీంతో నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడింది. ఈ పడవలను తొలగించేందుకు ప్రభుత్వం అబ్బులు టీమ్‌ను ఏర్పాటు చేసింది. అబ్బులు టీమ్ ఈ పడవలను తొలగించేందుకు శతవిధాలా ప్రయత్నిస్తోంది.

# ప్రపంచంలోనే మన ఖైరతాబాద్ వినాయకుడు ఫేమస్ : హరీశ్‌రావు

హైదరాబాద్, సెప్టెంబర్ 15 :భారతీయ సంస్కృతి చాలా గొప్పది అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించాలని ఆయన తెలిపారు. ఖైరతాబాద్ గణేషుడిని దర్శించుకున్న సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు.

ప్రపంచంలోనే మన ఖైరతాబాద్ వినాయకుడు ఫేమస్. ఒకప్పుడు వినాయక చవితి అంటే ముంబై గుర్తుకు వచ్చేది.. కానీ ఇప్పుడు దేశమంతా ఒకటే మాట అంటున్నది.. ఖైరతాబాద్ గణేశ్ మహారాజ్‌కి జై అంటున్నది. ప్రపంచంలోనే అతిపెద్ద వినాయకుడి విగ్రహాన్ని తయారు చేసే ఘనత మన ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ కమిటీ నిర్వాహకులకు దక్కింది. మనం ఇంట్లోనే చిన్న పూజ చేయాలంటేనే ఎన్నో ఇబ్బందులు పడుతాం. కానీ 70 ఏండ్ల నుంచి ఇంత భారీ స్థాయిలో గణేశ్ విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్నారంటే ఖైరతాబాద్ గణేశ్ నిర్వాహకుల కృషి గొప్పదని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. భారతీయ సంస్కృతి చాలా గొప్పది. భిన్నత్వంలో ఏకత్వం.. ఏకత్వంలో భిన్నత్వం ఉన్న సంస్కృతి మనది. మనకు ఏదైనా సమస్య వస్తే అందరం ఒక్కటై కదులుతాం.. అదే భారతీయ సంస్కృతి అని హరీశ్‌రావు తెలిపారు.

దసరా అయినా, దీపావళి అయినా, బతుకమ్మైనా, బోనాలైనా, శ్రీరామనవమి అయినా, వినాయక చవితి అయినా అందరం కలిసి గొప్పగా జరుపుకునే సంస్కృతి భారతీయులకు ఉంది.

ఈ సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. మనందరం వినాయక చవితి అనగానే ఒక జోష్ ప్రోగ్రామ్ అనుకుంటాం. కానీ ఎమోషన్ కూడా ఈ పండుగలో ఉంది. ఆనాడు స్వాతంత్ర్య ఉద్యమంలో బాలగంగాధర్ తిలక్ దేశ ప్రజలందరినీ ఒకేతాటి పైకి తీసుకొచ్చేందుకు వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించారు. ఈ ఉత్సవాలు స్వాతంత్ర్య పోరాటాన్ని ముందుకు నడిపించాయి. ఆ సంస్కృతిని మనందరం కొనసాగిస్తున్నాం. రాబోయే రోజుల్లో కూడా ఈ సంస్కృతిని కొనసాగిద్దామని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

ఇవాళ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో అకాల వర్షాలు, వరదలు రావడంతో ప్రజలు బాధ పడుతున్నారు. ఈ విఘ్నేశ్వరుడు రాష్ట్ర ప్రజలకు విఘ్నాలు తొలగించి, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుతున్నాను. కేసీఆర్ నాయకత్వంలో 9 ఏండ్ల పాటు గణేశ్ ఉత్సవాలను అద్భుతంగా నిర్వహించుకున్నాం. అదే పద్ధతిలో నిమజ్జన వేడుకలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించాలి. ఈ పరిసర ప్రాంతాల్లో ఎక్కడ చూసినా ఇసుకేస్తే రాలనంత జనం ఉన్నారు. మిమ్మల్ని చూస్తుంటే సంతోషంగా ఉందని హరీశ్‌రావు తన ప్రసంగాన్ని ముగించారు.

# ఘనంగా గణనాథుడి పల్లకి సేవా కార్యక్రమాలు

**—అల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు**



కరీంనగర్, సెప్టెంబర్ 15 : (నేటినిజం ప్రతినిధి) కరీంనగర్ పట్టణంలోని గణేష్ నగర్, విద్యా నగర్, సూర్యనగర్ లోని గణనాథుని మండపాల్లోఆదివారం ఘనంగా పల్లకి సేవ కార్యక్రమాలు నిర్వహించారు. దీనికిఅల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డిముఖ్యఅతిథిగా హాజరై, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణపతి పూజల్లో విశేషంగా పాల్గొనడం పూర్వజన్మ సుకృతమని, అదృష్టమని చెప్పారు.

స్వామి వారిని పూజించినవారికి సకల శుభాలతో పాటు అర్యోగం సిద్ధిస్తుందని తెలుపుతూ ప్రతి ఒక్కరు సాంప్రదాయలను గౌరవిస్తూ పలు పూజాది, సేవ కార్యక్రమాలను చేయాలని కోరారు. అదే విధంగా శివుని తనయునిగా పేరొందిన విఘ్నేశ్వరుడు సకల భాధలను నివారిస్తారని, శక్తిని ప్రసాదించి శక్తివంతులుగా తీర్చిదిద్దుతాడని చెప్పారు. వారి శ్లోకాలు, వ్రతకల్పం చాలా మహిమాన్వితమైనదని కొనియాడారు.

గణపతి నవరాత్రులు అనగానే సంతోషం, బంధుత్వం, అప్యాయత, సోదరభావం, ఆనందం వెల్లివిరుస్తాయని చెప్పారు. ప్రతి ఒక్కరు ఆ ప్రధమపూజ్యుని సేవలో తరించి నూతన ఒరవడిని రచించి అత్యుత్తమ జీవితాన్ని గడపాలని సూచించారు. స్వామి వారి విశిష్టత వర్ణింపలేనిదని తెలుపుతూ ప్రతి నిర్వహాకుడు వచ్చే సంవత్సరం నుండైనా మట్టిగణపతులను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షులుగా ఉండాలని కోరారు. రాబోయేటువంటి పట్టభద్రుల ఎంఎల్సి ఎన్నికలో విజయం సాధించే దిశగా అడుగులు వేసి నూతన చరిత్ర సృష్టించాలని మండపాల కార్యవర్గాలు నరేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత గణపతి మండపాల నిర్వహకులు, కాలనీవాసులు, అల్ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యారంగ పటిష్టతకు అహర్నిశలు కృషి చేస్తా

**-ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి నరేందర్ రెడ్డి**
**-అంబేద్కర్ స్టేడియంలో ఎమ్మెల్సీ ఓటు అభ్యర్థించిన నరేందర్ రెడ్డి**



కరీంనగర్, సెప్టెంబర్ 15 : (నేటినిజం ప్రతినిధి) శారీరంకంగా, మానసికంగా ధృఢంగా ఉన్న వారు అనేక విజయాలను నమోదు చేయడమే కాకుండా ఖ్యాతి గడిస్తారని కరీంనగర్ మెదక్ నిజామాబాద్ - ఆదిలాబాద్ పట్టబద్రుల నయోజక వర్గ అభ్యర్థి డా? వి.నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డా॥ బి.అర్ అంబేడ్కర్ స్టేడియంలో నిర్వహించనటువంటి మార్నింగ్ వాక్ కార్యాక్రమానికి విచ్చేసి మాట్లాడారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగం పటష్టపర్చడానికి, విద్యార్థులకు నాణ్యతమైన విద్యనందించటానికై అహార్నిశలు కృషిచేస్తూన్నామని చెప్పారు. అదే విధంగా తెలంగాణలో పట్టభద్రుల పాత్ర చాలా ఎనలేనిదని తెలుపుతూ వారు చేసిన త్యాగాలు చాలా గొప్పనైనవని తెలిపారు. పట్టభద్రులకు అన్ని రంగాలలో ప్రాధాన్యం కల్పించటానికి తాను అన్ని రకాలుగా ప్రయత్నించడమే కాకుండా వాటిని అమలు పర్చేలా ఒత్తిడి తెస్తానని చెప్పారు.

అదే విధంగా పలు సమస్యలను పరిష్కరించేదందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ప్రత్యేకంగా యువతకు ఉపాధి అవకాశాలను కల్పించి వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తానని చెప్పారు. ముఖ్యంగా వారికి స్వయం ఉపాధి పధకాలను అమలుపరుస్తామని తెలిపారు.

విద్యరంగం పట్ల పూర్తి అవగహాన కల్గినవాడిగా, సమాజంలో ఎదురవుతున్న సమస్యలు తెలిసినవాడిగా రాబోయే 2025 లో నిర్వహింపబడే పట్టభద్రుల ఎంఎల్సి ఎన్నికలలో నాకు మొదటి ప్రాధాన్యత ఓటు తనకే వేయాలని అభ్యర్థించారు. అదే విధంగా విద్యరంగ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తూన్న నరేందర్ రెడ్డి పలు వాకర్స్ అసోసియేషన్ కార్యావర్గాలు వారిని ఘనంగా సన్మానించారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఇకపై రాజరికపు పోకడలకు స్వస్తి

**- సబ్ రిజిస్ట్రార్లు కూడా సామాన్యులేననే భావన కలిగేలా రెవెన్యూ శాఖ కసరత్తు**
**-సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల రూపు రేఖలు మార్చే అంశంపై ప్రభుత్వానికి రెవెన్యూ శాఖ ప్రతిపాదనలు**

అమరావతి సెప్టెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఇకపై రాజరికపు పోకడలకు స్వస్తి పలకనుంది. సబ్ రిజిస్ట్రార్లు కూడా సామాన్యులేననే భావన కలిగేలా రెవెన్యూ శాఖ కసరత్తు చేస్తోంది. కోర్టుల్లో జడ్జిల తరహాలో సబ్ రిజిస్ట్రార్లు కూర్చొనే విధానానికి చెల్లు చీటీ పలికేలా రిజిస్ట్రేషన్ల శాఖ నిర్ణయాలు తీసుకోనుంది. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల రూపు రేఖలు మార్చే అంశంపై ప్రభుత్వానికి రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ సిసోడియా మంత్రి అనగని సత్య ప్రసాద్ ప్రతిపాదనలు చేశారు. క్షేత్రస్థాయి పర్యటనలు నేపథ్యంలో తాము గమనించిన ఆఫీస్ సెటప్‌లో మార్పులు తీసుకురావాలని నిర్ణయించి.. అమలుకు సర్క్యులర్ జారీ చేశారు.అన్ని ప్రభుత్వ ఆఫీసుల్లో ఉన్నట్టుగానే సబ్ రిజిస్ట్రార్ల సీటింగ్ ఆరెంజ్‌మెంట్ ఉండేలా చర్యలు తీసుకోనున్నారు. సబ్ రిజిస్ట్రార్‌కు ఉన్న ఎత్తైన పోడియం సీటింగ్ చుట్టూ వున్న రెడ్ క్లాత్ తొలగించాలని ఆర్‌పీ సిసోడియా అదేశించారు. సబ్ రిజిస్ట్రార్ చైర్ కూడా ఫ్లోర్ హైట్‌లో ఉండాలని.. ఆయన చుట్టూ ఎలాంటి పార్టిషన్ ఉండకూడదని ఆదేశించారు. భూములు రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా చేసే సామాన్య ప్రజలకు ఆఫీస్‌లో అత్యధిక గౌరవం ఉండాలని, రిజిస్ట్రేషన్ పూర్తి అయ్యే వరకు వచ్చినవారు నిలబడి వుండే విధానానికి స్వస్తి పలకాలన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆలస్యం అయితే వారికి టీ, మంచి నీరు ఆఫర్ చేసి గౌరవించాలని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోడియా ఆదేశిస్తూ.. ఈ మేరకు సర్క్యులర్ జారీ చేశారు.కాగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు ఇక నుంచి ప్రజలతో స్నేహపూర్వకంగా ఉండేలా ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంది.

# జైహింద్ యూత్ గణనాథుడి మండపం వద్ద అన్నదానం



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 15 :(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని గణేష్ నగర్ లో జైహింద్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుడికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ అన్నదానంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని, విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దేవుళ్ళ కంటే మొదటి దేవుడుగా వినాయకుడిని పూజించడం జరుగుతుందని, నవరాత్రులు పూజలు చేయడం ద్వారా ప్రతి ఒక్కరికి ఆ వినాయకుని ఆశీస్సులు ఉండాలని, పాడి పంటలతో రైతులు సుఖ సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. వారి వెంట బొందుల మహేష్, రామదీర్థపు వెంకన్న, దాడి మల్లేశం, బందుల శ్రీనివాస్, రామతీర్థం రాజు, లక్ష్మిరాజం తదితరులు ఉన్నారు.

# గోవిందరాజస్వామి వారికి శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ

తిరుపతి సెప్టెంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: తిరుపతి గోవిందరాజస్వామి వారి పవిత్రోత్సవాల్లో భాగంగా ఆదివారం శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, తోమాలసేవ, సహస్ర నామార్చన నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామివారి ఉత్సవర్లను యాగశాలకు తీసుకు వచ్చి వైదిక కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, కొబ్బరినీళ్లు, తేనె, పసుపు, చందనంలతో అభిషేకం నిర్వహించారు. మూలవర్లకు, ఉత్సవర్లకు, ఉప ఆలయాలకు, పరివార దేవతలకు విమానప్రాకారానికి, ధ్వజస్తంభానికి, శ్రీ మఠం ఆంజనేయస్వామివారికి పవిత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్ద జీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఈవో శాంతి, సూపరింటెండెంట్ మోహన్‌రావు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనంజయ పాల్గొన్నారు.

# గణనాథుల సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 15 :(నేటినిజం ప్రతినిధి): గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వేములవాడ పట్టణంలోని భగవంత రావు నగర్ లో గణేష్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో గణనాథున్ని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండప నిర్వహకులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు.

# ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

**- ఖమ్మంకు చేరుకున్న దక్షిణ తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్ర బృందం**



ఖమ్మం, సెప్టెంబర్ 15 : (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ప్రారంభించిన 33 జిల్లాల చైతన్య యాత్రలో భాగంగా దక్షిణ తెలంగాణ ఉద్యమకారుల యాత్ర బృందం ఆదివారం ఖమ్మంకు చేరుకున్న సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యమకారులు ఘన స్వాగతం పలికారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమకారుల పోరం చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ పాల్గొని మయూరి సెంటర్ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం ఈనెల 27వ తేదీన సికింద్రాబాద్ హరి హర కళ భవనంలో జరిగే ఉద్యమకారుల సన్మాన కార్యక్రమం కు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఉద్యమకారులందరికీ సన్మానం, గుర్తింపు కార్డులను జారీ చేయడం జరుగుతుందని అన్నారు. కావున 33 జిల్లాల ఉద్యమకారులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ యాత్ర ముఖ్య ఉద్దేశం తెలంగాణ ఉద్యమం లో పాల్గొన్న ప్రతి ఉద్యమకారునికి 250 చదరపు గజాల స్థలం, పెన్షన్ 25వేల రూపాయలు, ఉద్యమకారుల గుర్తింపు కార్డులు జారీ చేయడంతో పాటు ఉద్యమకారుల సంక్షేమ బోర్డు కు పదివేల కోట్లు బడ్జెట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఉద్యమ పార్టీ మోసం చేసినప్పటికీ కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తామని ఎన్నికలహామీలో ఇచ్చారని, మేనిఫెస్టోలో కూడా పెట్టి అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడచిపోతున్నప్పటికీ అతీ గతీ లేదని ఆవేదన వ్యక్తంచేశారు. తమ న్యాయమైన డిమాండ్లను నెరవర్చాలని లేని యెడల మరో పోరాటం తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అమర వీరుల స్తూపం వద్ద నుండి బాబురావు పెట్రోల్ బంక్ వరకు ర్యాలీగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో అర్వపల్లి విద్యాసాగర్, పసుపులేటి నాచరయ్య, వగడాల నరేందర్, బచ్చల పద్మాచారి, రవిచంద్ర చౌహన్, షేక్ నాగుల్ మీరా, నందిగామ జానీ, మంచికంటి నరేష్, లింగనబోయిన సతీష్, రాచమల్ల ఉమా యాదవ్, రెడ్డిబోయిన వరలక్ష్మి, మోదుగు ఆశీర్వాదం, పాలకుర్తి కృష్ణ, కొప్పెర జానకి రాములు, భూక్య శ్రీనివాస్ నాయక్, వసీం, నేలవెల్లి వెంకటేశ్వర రావు, అబ్బాస్, కొండ్రు రజినికాంత్, బురాన్, ఆసిఫ్, దరిపల్లి వీరబాబు, సీతారాములు, భట్టు రాజేంద్ర నాయక్, బెల్లంకొండ నాగేశ్వరావు, కర్ణాకర్ గౌడ్, పెళ్లూరి విజయ్ కుమార్, అడప ప్రవీణ్, బాలిని భాస్కర్ రెడ్డి, దొడ్డ శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర గంగాధర్, కామనీ అనంతలక్ష్మి, ధనలక్ష్మి, స్వరూప, కృష్ణవేణి, పాగి వెంకన్న, కళాబృందం తదితరులు పాల్గొన్నారు.

# మహేష్ గౌడ్ గారి నాయకత్వంలో కాంగ్రెస్ మరింత బలోపేతం...

**-కాంగ్రెస్ పార్టీ తోనే బీసీలకు సమన్యాయం.**
**-అట్టహాసంగా నూతన టీపీసీసీ అధ్యక్షుడి ప్రమాణస్వీకరోత్సవం. -- అసెంబ్లీ గన్ పార్క్ నుండి గాంధీభవన్ వరకు వేలాది కార్యకర్తల అధ్వర్యంలో భారీ ర్యాలీ**
**-ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ దీపా దాస్ మున్షీ,సెక్రటరీల తో కలిసి పాల్గొన్న నీలం మధు ముదిరాజ్**

సంగారెడ్డి, సెప్టెంబర్ 15 :(నేటినిజం ప్రతినిధి):నూతన టీపిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని మెదక్ పార్లమెంటు కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.

నూతన టీపీసీసీ రథసారథిగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా అసెంబ్లీ గన్ పార్క్ నుండి గాంధీభవన్ వరకు జరిగిన ర్యాలీలో గన్ పార్క్ వద్ద ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపి ర్యాలీ లో పాల్గొన్న నీలం మధు ముదిరాజ్.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ బీసీ బిడ్డకు పెద్ద పీట వేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నాయకత్వ బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వానికి రుణపడి ఉంటామన్నారు. అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యతనిస్తూ ఓట్లతోపాటు రాజకీయ అధికారం సైతం అప్పగిస్తూ అన్ని వర్గాలను ప్రోత్సహిస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఒకవైపు బీసీలకు రాజకీయ అవకాశాలు మరింతగా పెంపొందించేందుకు బీసీ కుల గణనను త్వరలో ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. బీసీ బిడ్డకు పిసిసి రథసారధిగా అవకాశం కల్పించేలా ప్రోత్సహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ మంత్రులకు ముఖ్య నాయకులకు బీసీ కులాల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కార్పొరేషన్ చైర్మన్ శివసేన రెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.
'Editor: B. Devadas.
**RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.